# కర్నూలు | నంద్యాల
# వార్త

17 ఏప్రిల్, 2025 గురువారం పేజీలు 4


## శ్రీరామాలయ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్

**కర్నూలు విద్య, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః**
నగరంలోని మెయిన్ బజారులో వెలిసిన శ్రీరామలయం శతాబ్ది బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం జరిగిన శ్రీసీతారాముల దివ్యమంగళ రథోత్సవకార్యక్రమంలోరాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీతోపాటు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ రథాన్నిలాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. నగరంలోని గడియారం అసుపత్రి నుండి ప్రారంభమైన శ్రీసీతారాముల రథోత్సవకార్యక్రమం మేడం వారి సత్రం వరకు కొనసాగింది. శ్రీసీతారాముల దివ్యమంగళ రథోత్సవం కొనసాగిన రహదారుల్లో జై శ్రీరాం నినాదాలు హోరెత్తాయి. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నగరంలోని మెయిన్ బజారులో వెలసిన శ్రీరామాలయం శతాబ్ది బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తనవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. 1925 సంవత్సరం నుండి గత వంద సంవత్సరాలుగా శ్రీరామాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయ మన్నారు. తాను కూడ తన తాతగారి స్వగ్రామమైన తుంబలం గ్రామంలో శ్రీరాముని ఆలయాన్ని అభివృద్ధిపరిచామని చెప్పారు. ఈ ఆలయాన్ని ఐదు వేల సంవత్సరాల కిందట పాండవులు నిర్మించినట్లు చరిత్ర చెబుతుందని వివరించారు. అలాంటి ఆలయంను తాము జీర్ణోద్ధరణ చేసి నిత్యం పూజలు జరిగేలా కృషిచేశామని తెలిపారు.



## శ్రీరంగనాథుని సన్నిధిలో ఎంపి బైరెడ్డి శబరి

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 16 , ప్రభాతవార్త**
తర్తూరు శ్రీరంగనాథుని సన్నిదిలో ఎంపి బైరెడ్డి శబరి బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎంపి నిధులు 5లక్షల రూపాయలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం ఎంపి శ్రీస్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లారు. ఈఓ సాయికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా గణపతి పూజ అనంతరం శ్రీ లక్ష్మీ రంగనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ అధికారులు సాంప్రదాయం బద్దంగా ఎంపికి అమ్మవారి పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం ఆమెకు శాలువతో సన్మాంచి, శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అమె శ్రీ రంగనాథుని రథం వద్దకు వెళ్లి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ చంద్రశేఖర నాయక్, ఎంపిడిఓ గోపిక కృష్ణ,డిప్యూటీ తహాశీల్దార్ సత్యదీప్, ఏఎస్ఓ హనుమంతు ,ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాసరెడ్డి, ఇంజనీరు నాగేంద్రబాబు, మాజీ జె డ్పీటిసి నాగేశ్వరరావు, మండడి కరుణాకరరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, తిరుమలరావు, శివ చంద్రుడు, బాలనారాయణ గౌడు, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## దేవుని మాన్యం అంటే.. డోంట్ కేర్..!

- డబ్బుకే ప్రాధాన్యత
- పొలాలు బీడైతే మాకేంటి
- ఏడాదికోసారి మాన్యం వేలం పాటలు
- నష్టపోతున్న రైతులు
- ఈవో ఉన్నారా..? ఉంటే ఎవరు..!



**ప్రతి రైతు తన పొలం గాని, కౌలుకు తీసుకున్న పొలాన్ని గాని ఎలాంటి గడ్డి కలుపు లేకుండా పరిశుభ్రంగా పెట్టాలని ప్రయత్నిస్తాడు. దీనికి పెట్టుబడి పెట్టడానికి వెనుకాడడు. ఎందుకంటే పొలం బాగుంటే పంట పండుతుంది, పొలం సరిహద్దులు అంటే గట్లు శుభ్రంగా ఉంటాయి. కానీ ఎండోమెంట్ అధికారుల నిర్ణయాల వల్ల దేవుని మాన్యం అంటే డోంట్ కేర్, దేవాలయం మాన్యాలు బీడు భూములుగా మారే పరిస్థితి మొదలైంది. ఎందుకంటే దానికి కారణం ఏడాదికి ఒకసారి మాన్యం వేలం పాటలకు అధికారులు నిర్ణయం తీసుకోవడమే. వివరాలలోకి వెళితే...**

**మిడుతూరు ఏప్రిల్ 16 ప్రభావతవార్త:**
మండల కేంద్రమైన మిడుతూరు లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కి 117 ఎకరాల మాన్యం రామేశ్వర దేవాలయానికి 51 ఎకరాల మాన్యానికి నేడు వేలం పాటలు నిర్వహించనున్నారు. గతంలో మూడు సంవత్సరాలకు ఒకసారి మాన్యం వేలం పాటలు నిర్వహించేవారు. అయితే గత సంవత్సరం నుండి ఏడాదికి ఒకసారి మాన్యం వేలం పాటలు నిర్వహిస్తున్నారు. కారణమేమంటే మూడు సంవత్సరాలకు ఒకసారి మాన్యం వేలం పాటల నిర్వహిస్తే గుత్తలు సక్రమంగా వసూలు కావడం లేదని ఈ ఏడాదికి ఇవ్వాల్సిన గుత్తా వచ్చే ఏడాదికి కలిపి ఇస్తామని, కొంత నగదు ఇచ్చి వచ్చే ఏడాది కలిపి ఇస్తామని, మిగతా డబ్బులు ఇవ్వడంలో జాప్యం చేయడం, నష్టం వచ్చిందని చెప్పడం ఇలా ఏదో ఒక కారణంతో గుత్త వసూలు సక్రమంగా రావడం లేదనే కారణంతో ఏడాదికోసారి వేలంపాటలు నిర్వహించేందుకు ఎండోమెంట్ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. దీంతో రైతులు ఏడాదికి ఒకసారి వేలంపాట నిర్వహించడం వల్ల పొలాలకు బలం పెట్టే చర్యలు తీసుకోవడం లేదు. పొలానికి పెట్టుబడి పెట్టడానికి రైతులు భయపడుతు న్నారు.ఎందుకంటే ఏడాదికోసారి కాబట్టి పొలానికి ఎంత పెట్టుబడి పెట్టిన వచ్చే ఏడాదికి నాకు పొలం దక్కుతుందో లేదోనే అనుమానంతో రైతు పొలానికి ఎరువు తోలడం కానీ బలం పెంచే చర్యలు చేపట్టడం లేదు. కాగా ఇదే పరిస్థితి కొనసాగితే పొలాల గట్లు చెట్లు, కలుపు పెరిగి రోజురోజుకు పొలం తగ్గి భూములు బీడు గా మారే ప్రమాదం ఉంది. ఇది ఇలా ఉంటే ఎండోమెంట్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల దేవాలయాల, ఆ లన ,పాలన పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసలు దేవాలయాలకు ఎండోమెంట్ అధికారి ఎవరు? ఉంటే ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళతారు మరోవైపు స్వామి, అమ్మవార్లకు పూలదండల అలంకారం కరువైందని చివరికి పురోహితునికి జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదనే ప్రచారం జరుగుతుంది. మరి ప్రతి ఏడాది మాన్యం ద్వారా వచ్చే లక్షల రూపాయలు ఎక్కడ ఆ లక్కెక్కడ, అంతా నిర్లక్ష్యం దేవాలయాలకు ధర్మకర్తలు లేరు, దేవాలయాల కోసం ఒక ప్రత్యేక శాఖ ఉన్న , అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలనా పాలనా చూసేవారు కరువయ్యారు. మూడేళ్లకు ఒకసారి మనం వేలం పాటల నిర్వహిస్తే గుత్తలు సక్రమంగా వసూలు కావు, మరి ఏడాదికి ఒకసారి మాన్యం వేలంపాట నిర్వహిస్తే భూములు బీడ్ అవుతున్నాయి. మరి సమస్య పరిష్కారం ఎలా,దీనికి సమాధానం వేలంపాటలు నిర్వహణకు వచ్చే డబ్బులు తీసుకెళ్లే ఎండోమెంట్ అధికారులు చెప్పాలి. లేదంటే దేవుని సొమ్ము అంతే.

## అంతర్జాతీయ డీజిల్ దొంగలు అరెస్టు

- 11 మంది నిందితులను అరెస్టు చేసిన వన్‌టౌన్ పోలీసులు
- రూ.10.35 లక్షలు నగదు, 350 లీటర్ల డీజిల్, నాలుగు వాహనాలు, 10 ఖాళీ క్యాన్‌లు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన ఆదోని డీయస్పీ హేమలత

**ఆదోనిటౌన్, ఏప్రిల్16, ప్రభాతవార్త;**
గత ఎనిమిదేళ్ల నుంచి డీజిల్ దొంగతనం చేస్తూ అదే వృత్తిగా ఎంచుకున్న అంతర్జాతీయ డీజిల్ దొంగల ముఠాను బుధవారం సిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద ఆదోని వన్‌టౌన్ పోలీసులు 11 మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు డీయస్పీ కార్యాలయ ఆవరణలో 11 మంది డీజిల్ దొంగలను, రూ.10,30,140 నగదును, స్వాధీనం చేసుకున్న నాలుగు వాహనాలు, 10 ఖాళీ క్యాన్‌లను మీడియాకు చూపుతూ ఆదోని డీయస్పీ హేమలత, వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ వివరించారు. గత ఎనిమిదేళ్లుగా ఆయా రాష్ట్రాలు, జిల్లాల్లో పార్కింగ్ చేసిన లారీలను టార్గెట్ చేసుకుని డీజిల్ ట్యాంకును పగలగొట్టి, అందుఓ ఉన్న డీజిల్‌ను దొంగతనం చేసేవారని చెప్పారు. వీరంత తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లా మూడు తండాలకు చెందిన 11 మంది ఉన్నారన్నారు. ఇందులో రమేష్‌నాయక్ అలియాస్ చోటానాయక్, పాండునాయక్, పాపా నాయక్, రవినాయక్, మమేష్‌నాయక్, కిషన్‌నాయక్, పాల్తియా రవినాయక్ అలియాస్ బిల్లా రవి, సభావత్ రవినాయక్, చావన్ సురేష్‌నాయక్ అలియాస్ దేశముదురు, వర్త కిషన్ నాయక్, రవికుమార్ రాథోడ్‌లు కలిసి డీజిల్‌ను దొంగలించి, నగదు రూపంలో చేసుకుని జల్సాలకు పాల్పడుతున్నార న్నారు. మరో ముగ్గురు వర్త్య రవినాయక్ అలియాస్ గూగుల్ రవి, భాస్కర్, అనంతపురం జిల్లా వజ్రకరూర్‌కు చెందిన బజార మహేష్‌నాయక్‌లు పరారీలో ఉన్నారని చెప్పారు. డీజిల్ దొంగతనమే వీరు వృత్తిగా ఎంచుకున్నారని, వీరిలో కొంతమంది డీజిల్ దొంగతనం చేస్తే మరికొంతమంది దానిని అమ్మి నగదు వసూలు చేసేవారన్నార. నెలరోజుల పాటు ఈ దొంగల ముఠాను పట్టుకునేందుకు సమయం పట్టిందన్నారు. బుధవారం రాబడిన సమాచారం మేరకు సీఐ శ్రీరామ్ సిబ్బందితో కలిసి స్థానిక సిరుగుప్ప చెక్‌పోస్టు వద్ద 11 మందిని అరెస్టు చేశారన్నారు. వారి వద్ద నుంచి రూ.10,30,140 నగదు, 350 లీటర్ల డీజిల్, నాలుగు వాహనాలు (కార్‌లు), 10 ఖాళీ క్యాన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నాలుగు, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఒకటి, ఆలూరు పోలీస్‌స్టేషన్ లో ఒకటి చొప్పున కేసులు కూడా నమోదు అయ్యాయన్నారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు.





## శ్రీరస్తు.. శుభమస్తు..!

- మస్తుగా పెళ్లీలు..శుభకార్యాలు..
- మోగనున్న బాజాభజంత్రీలు..

**కోసిగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**
పెళ్లంటే నూరేళ్ల పంట..అన్నారు నాటి పెద్దలు.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పెళ్లి సమయం వచ్చిందని కుటుంబ సభ్యులు తమ పిల్లలకు వివాహాలు చేసేందుకు సిద్ధమయ్యారు.. దీంతో శ్రీరస్తు..శుభమస్తు అంటూ పెళ్లీడు వచ్చిన యువతీ, యువకులు ఉన్న ప్రతి ఇంట్లో బాజా భజంత్రీలు మోగనున్నాయి.పెళ్లి అంటేనే ఇద్దరు వ్యక్తులు, రెండు కుటుంబాలకు సంబందించి ముఖ్యమైన అంశం కాబట్టి అందుకే హిందూ మతంలో దీనికి చాలా ప్రాధాన్యతనిస్తారు..అందుకే పెళ్లి చేయాలంటే పెద్దలు మంచి రోజుల ఎప్పుడున్నాయో అని వేచి చూస్తారు.. పెళ్లి చేసే ముందు ఎన్నో జాగ్రతలు తీసుకుంటారు.. ముఖ్యంగాజ్యోతిషులను కలిసి మంచి ముహూర్తాలు తెలుసుకుంటారు.. ఈక్రమంలో గ్రహాలు, నక్షత్రాలు అనుకూలంగా ఉన్నాయా లేదా అని ఆచీతూచీ నిర్ణయాలుతీసుకుంటారు.. ఈతరుణంలో పెళ్లీల కోసం ఎదురు చూస్తున్న యువతీ యువకులకు శుభవార్త అందింది.. ఈ వేసవి కాలంలో శుభకార్యాల ఘడియలువచ్చేసాయి.. ఈ ఏడాది మంచి ముహూర్తాలు ఈరెండు నెలల్లో బాగా ఉన్నట్లు పురోహితులు తెలుపుతున్నారు. దీంతో బుధవారం నుంచే పెళ్లీల సీజన్‌మొదలైందని చెప్పవచ్చు..

**పెళ్లీల ముహూర్తాలు:** ఈ రెండు నెలల్లో జరిగే పెళ్లీలకు సంబందించి మంచి ముహుర్తాల గురించి పురోహితులు ఇలా తెలుపుతునా న్నరు..

**ఏప్రిల్ నెలలో:** 16, 18, 20, 21, 23, 30 తేదీలలో ముహూర్తాలు ఉన న్నట్లు తెలుపుతునా న్నరు.. అలాగే

**మే నెలలో:** 1, 3, 4, 8, 9, 10, 11, 14, 16, 18, 19, 21, 23, 24, 30 తేదీలలో ఉండగా

**జూన్ నెలలో:** 2, 4, 5, 6, 7, 8, తేదీలలో మంచి రోజులు ఉన్నాట్లు తెలుపుతున్నారు.. ఇకపోతే జూన్ 11 నుంచి జూలై 12వ తేది వరకు ఆషాడమాసం కారణంగా శుభకార్యాలకు ఎటువంటి ముహూర్తాలు లేవని తెలిపారు..తిరిగి జూలై25 నుంచి శ్రావణమాసం ప్రారంభం నుంచి మంచి రోజులు ఉంటాయని పురోహితులు తెలుపుతునా న్నరు..కాగా ఏప్రిల్ 30 అక్షయ తృతీయ సందర్భంగా వేల పెళ్లీలు జరిగే అవకాశం ఉందని పురోహితులు అంచనా వేస్తున్నారు.. ఇక ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మంచి ముహూర్తాలుఅధికంగా ఉండటంతో తెలుగింట వివాహ వేడుకలకు సిద్దం అవుతున్నారు..

## తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు- ఎమ్మెల్యే

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**
ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదులను క్షుణంగా పరిశీలించి, చిత్తశుద్ధితో పనిచేసి పరిష్కారం చూపాలని నందికొట్కూరు ఎంఎల్ఏ గిత్త జయసూర్య అధికారులను ఆదేశించారు. రాష్ట్రముఖ్య మంత్రి ఆదేశాల మేరకు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో బుదవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి 36 ఫిర్యాదులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ ంగా పరిశీలించి, ఫిర్యాదులు అలస్యం కాకుండా సకాలంలో పరిష్కరించాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం చేయొద్దని, తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని, పరిష ్కరించకపోతే కారణం సంబందిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలన్నారు. వైకాపా ప్రభుత్వ హయంలో చేపట్టిన జగనన్న రీసర్వే తప్పులు తడకగా సాగిందని, ఈ లోపాలను సరిదిద్ది రైతులకు న్యాయం చేసేందుకు అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం తూడిచెర్ల, పారుమంచాల గ్రామాలకు చెందిన బోకూరి దావీదుకు రూ 52,295లు జాదవ్ లింగేశ్వరరావు కుంటుంబానికి 1,16,390 రూపాయలు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ చంద్రశేఖర నాయక్, ఎంపిడిఓ గోపిక కృష్ణ,సర్పంచ్ మోటు బాలయ్య, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లయాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వర రెడ్డి, మాజీ ఎంపిపి మండడి వెంకట రమణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ మండడి నారాయణ రెడ్డి, ఏఓ కృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరు నాగేంద్రబాబు, శివరామిరెడ్డి, జంగాల పెద్దన్న,కృష్ణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, రవియాదవ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులపై.. బెల్టు నిర్వాహకుల దాడి..!

- మద్యంపై చేయ్యేస్తే .. చేతులు నరికేస్తాం ...!
- అడ్డుపడిన ఎక్సైజ్ ఎస్.ఐ పై తిరుగుబాటుకు యత్నించిన నిర్వాహకులు ..!!
- ఒకే లైసన్స్‌కు అదనంగా మరోకటి ఏర్పాటైన మద్యం దుకాణాలు
- బుట్టదాఖలైన కూటమి ప్రభుత్వ హెచ్చరికలు
- ఎక్సైజ్ ఎస్.ఐపై దాడి జరుగలేదు - సి.ఐ మంజుల వివరణ



**ఎక్కడైనా .. అక్రమంగా బెల్టు షాపులను నిర్వహిస్తే బెల్టు తీస్తామని ఒక్క పక్క సాక్షాత్తు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు ... ఆ శాఖ మంత్రి కొల్లురవీంద్రలు ప్రతి రోజు ఘాటైన హెచ్చరికలు చేస్తునే .. ఉన్నా ... ఆ హెచ్చరికలను బెల్టు షాపుల నిర్వాహకులంతా బుట్టదాఖలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో కూటమి ప్రభుత్వ హెచ్చరికలను గాలికొదిలేసిన బెల్టు షాపుల నిర్వహణలు రోజు రోజుకి పెరిగిపోవడమే గాక ఈ వ్యాపారాలపై మద్యం వ్యాపారాల మధ్య పోటీ తీవ్ర స్థాయికి చేరడంతో వారు నిర్వహించే బెల్టు షాపుల అమ్మకాలను ఇక నేరుగా బహిరంగా ప్రాంతాలల్లోనే నిర్వహించే ప్రయత్నం చేసేందుకు దిగడం గమనార్హం.**

**కోడుమూరు,ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**
ఈ పోటీ తత్వంతో బెల్టు నిర్వాహకులు మద్యం అమ్మకాలను పెంచుకునేందుకు ఎవ్వరికీ వారు అడ్డదిడ్డంగా లైసన్స్ మద్యం షాపుల మాదిరిగా బెల్టు షాపులను ఏర్పాటు చేసుకుంటూ అక్రమ మద్యం వ్యాపారాలను నిర్వహించడం శోచనీయం. ఇలాంటి వాటిపై తలెత్తిన వివాదాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ నెల 14వ తేదిన కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిష్ణగిరి మండలం అముకుతాడు గ్రామంలో అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన బెల్టు షాపులపై దాడులు చేసేందుకు వచ్చిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్సు మెంట్ అధికారులపైనే బెల్టు షాపుల నిర్వాహకులు దాడులు దిగేందుకు పూనుకోనే ప్రయత్నాలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ దృశ్యాలన్నీ అక్కడున్న స్థానికుల సెల్‌ఫోన్ల ద్వారా విడియోలు తీసి ఆ మాధ్యమాలను షోషల్ మిడియాల్లో హల్ చల్ చేశారు. దీంతో ఈ సంఘటన దృశ్యాలన్నీ అంతటా వైరల్‌గా మారాయి. తాము పెట్టిన బెల్టు షాపులపై దాడులు చేసేందుకు వచ్చే అధికారులెవ్వరైనా .. మద్యంపై చేతులేస్తే ... ఆ చేతులను నరికేస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేస్తూ అధికారులపై తిరగబడడంతో అక్కడి నుంచి ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు వెనుదిరిగి పోయిన సంఘటనపై నెటిజన్లతో పాటు స్థానికులంతా కూటమి ప్రభుత్వ వైకరిపై పెదవిరుస్తున్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వ వైఖరిల్లో మార్పు రాకపోతే రాబోయే రోజుల్లో బెల్టు షాపులు నిర్వాహకుల ఆగడాలు పెరగడమే గాక వారి ఆదాయాలను పెంచుకునేందుకు ఇళ్లదగ్గరకు వచ్చి జనంతో బలవంతంగా మద్యం తాపించే రోజులొస్తాయోనన్న అనుమానాలను రేకితిస్తున్నాయి.

**ఒక లైసన్స్‌కు మరోక మద్యం షాపు ఏర్పాటు :** క్రిష్ణగిరి మండలంలో అధికారికంగా రెండు మద్యం షాపులను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. అయితే ఇక్కడున్న మద్యం లైసన్స్ పొందిన మద్యం దుకాణదారులు లైసన్స్ షాపుల్లాగ మరో చోట లైసన్స్ మద్యం దుకాణాల మాదిరిగా ఏర్పాటు చేసుకొని వ్యాపారాలను చేగాస్తున్నారు. ఎంతో ధర్జాగా ఈ వ్యాపారాలను సాగిస్తున్న వాటిపై కోడుమూరు ఎక్సైజ్ అధికారులు, అక్కడున్న స్థానిక పోలీసులు కానీ అటు వైపు వెళ్లక పోవడం గమనార్హం. ఈ విధానాలు రాష్ట్రంలో ఎక్కడా లేని విధి విధానాలు ఇక్కడ అమలవ్వడం కొసమెరుపు.

**అంతటా ఇదే పరిస్థితే :** కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటైన మద్యం షాపుల నిర్వాహకులు కూడా ఎవ్వరికీ వారు బెల్టు షాపుల నిర్వహణలపై పోటా పోటీగా మద్యం వ్యాపారాలను సాగించే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అయితే ఈ పోటీ వ్యాపారంలో కొన్ని మద్యం షాపుల నిర్వాహకులే ముందుంటున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఆ షాపుల నిర్వాహకులు అన్ని చోట్ల వారి మద్యంనే తీసుకొస్తూ బెల్టు షాపుల నిర వ్వహణలు సాగిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఎక్సైజ్ ఎస్.ఐపై దాడి జరుగలేదు :** క్రిష్ణగిరి మండలం అముకతాడు గ్రామంలో బెల్టు షాపులపై దాడి చేసేందుకు వెళ్లిన ఎక్సైజ్ ఎస్.ఐపై ఎలాంటి దాడి జరుగలేదని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల వివరణ ఇచ్చింది. గ్రామంలో ఏర్పాటైన మద్యం షాపుల నిర్వాహకుల మధ్య ఏర్పడిన వివాదాలపై వచ్చిన ఫిర్యాదులపై అక్కడికి వెళ్లారు తప్ప అక్కడ ఎలాంటి దాడి జరుగలేదని సమాధానం ఇచ్చారు.

## తిమ్మనాయునిపేటలో ఆళ్లగడ్డ డీఎస్పీ పల్లెనిద్ర

**కొలిమిగుండ్ల, ఏప్రిల్16, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనా యునిపేటలో బుధవారం రాత్రి ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి గొడవలు, కక్షలు, కార్పణ్యాలు ఉండరాదని ప్రజలు ప్రశాంత జీవనం గడపాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే గొడవలు పడకుండా మా దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. డీఎస్పీ వెంట కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




## పొగాకు రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం


- ఎమ్మెల్యే విరూపాక్షి



**దేవనకొండ, ఏప్రిల్16, ప్రభాతవార్త;** పొగాకు రైతులను ఆదుకోవడంలో ఎన్‌డీయే కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి పేర్కొన్నారు. బుధవారం పొగాకు పంటను సాగు చేసిన రైతులు ఎమ్మెల్యేను కలిసి తమ పంట ఉత్పత్తులను కంపెనీలు కొనడం లేదని స్థానిక రైతులు వడ్డే రాజశేఖర్, వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా టీడీపీ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. పాలక ప్రభుత్వాలు పొగాకు, మిర్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల జెడ్పీటీసీ (వైఎస్సార్సీపీ మండల కన్వీనర్) కిట్టు, వైసీపీ మండల నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు పాల్గొన్నారు.

## దేవస్థాన వైద్యశాలను పరిశీలించిన ఈఓ

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్16, ప్రభాతవార్త**
శ్రీశైలదేవస్థానం వైద్యశాలను మరింతగా అభివృద్ది పరిచేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు అధికారులను కొరారు. బుదువారంనాడు వైద్యశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను, ఔషదాలను, సిబ్బంది పనితీరు,వైద్య పరికరాలు పనితీరు, పేషేంట్లకు అందించే వైద్యసేవలను తదితర వంటివాటిని అక్కడి వైద్యులను, సిబ్బందిని అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ రోజుకు సగటున 250 నుంచి 280 మంది దేవస్థానం వైద్యశాలలో సేవలను పొందడం జరుగుతుందని అన్నారు.అత్యవసర వైద్యం అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.వైద్యశాల సిబ్బంది అందరు కూడా పరస్పర సమన్వయంతో విధులను నిర్వర్తించాలని వారికి సూచించారు.వైద్యశాలలో ఉన్నా అయా రకాల పరికరాలను అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు.వైద్యశాల నిర్వహణకు తగు సాఫ్టువేరును రూపోందించాలని ఐ.టి విభాగాన్ని ఆదేశించారు. దేవస్థానం వైద్యశాలకు పారిశుధ్యం పట్ల కూడా ప్రత్యేకశ్రద్ద కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ నరసింహారెడ్డి,ప్రజాసంబందాల అధికారి టి.శ్రీనివాసరావు,పర్యవేక్షకులు గంజి రవి, ఎం.శ్రీనివాసరావు, ఆపోలో వైద్యులు పవన్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



# పల్లెపల్లెలో అభివృద్ధి బాటలో.. ఎంఎల్ఏ బుడ్డా

**: ఆత్మకూరు మండలంలో నిర్మించిన నూతన సీసీరోడ్లు ప్రారంభం**
**: నల్లకాల్వ, వెంకటాపురం, వడ్లరామాపురం, కరివేన గ్రామాలలో ప్రారంభోత్సవాలు**
**: శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి బాటలో నడిపిస్తాం**



**ఆత్మకూరు, ఏప్రిల్16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక చొరవతో పల్లె పండుగ నిధులను కేటాయించి శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల పరిధిలో గ్రామీణ ప్రాంతాలో నూతనంగా నిర్మించిన సీసీరోడ్ల ప్రారంభోత్స వాని బుదవారం మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామంలో రూ.20లక్షలు, వెంకటాపురం గ్రామంలో రూ.45.50లక్షలు, కరివేన గ్రామంలో రూ.2.25కోట్లు, వడ్లరామాపురం గ్రామంలో రూ.35లక్షలతో నిర్మించిన పల్లె పండుగ సీసీ రోడ్లను పెద్దఎత్తున్న ప్రారంభించారు. ముందుగా నల్లకాల్వ గ్రామ సర్పంచ్ పుస్తెల వెంకటరమణ, టిడిపి సీనియర్ నాయకుల ఆద్వర్యంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలను ఆహ్వానించారు. అనంతరం కరివేన గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు కొండలరావు, రాష్ట్ర ఎస్టీ టిడిపి నాయకులు ఆర్.రవినాయక్, దినకర్‌రావు, గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, మండల ఎంపిపి నల్లకాల్వ తిరుపాలమ్మ ఆధ్వర్యంలో నూతన సీసీ రోడ్లను ప్రారంభించారు. వెంకటాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మహానంది గంగాదేవి, టిడిపి మండల సీనియర్ నాయకులు రాజేంద్రారెడ్డిల ఆద్వర్యంలో ప్రజానీరాజనం మద్యలో పూల వర్షంతో పెద్దఎత్తున్న స్వాగతం పలికారు. గ్రామంలో నిర్మించిన నూతన సీసీరోడ్లను ప్రారంభించారు. వడ్లరామాపురం గ్రామంలో మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, జనసేనాపార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరాములు, టిడిపి నాయకులు చిన్న ఆద్వర్యంలో పూలపుష్పాలతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదాపు కోట్లాది రూపాయాల నిధులు కేటాయించి పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ఎన్డిఏ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన గ్రామ అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించి ఎన్నడులేని విదంగా ఆ గ్రామాని అభివృద్ధి చేసిన చరిత్ర ఎన్డిఏ ప్రభుత్వానికి దక్కిందని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తూ విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమంపై ముందుకు వెళ్తున్నామని వివరించారు. ప్రజా సమస్యలు ఏవైన ఉంటే తమ దృష్టికి తీసుకోని వస్తే పరిష్కార మార్గం చూపిస్తామన్నారు. పల్లెపల్లెను అభివృద్ధి బాటలో నడిపించే విదంగా కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, మండల ఎంపిడిఓ సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తిరుమలనాయుడిని కలిసిన టీడీపీ నాయకులు

**ఆదోనిలీగల్, ఏప్రిల్16, ప్రభాతవార్త;** ఎమ్మెల్సీ తిరుమలనాయుడిని ఆదోని 5వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి అమర్ ప్రకాష్ బుధవారం కలిశారు. టీడీపీ పార్టీ సభ్యత్వం కార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ టీడీపీ సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## అగ్రహారం కొండల్లో తవ్వకాలకు అడ్డుకట్టవేయాలి

**ఆలూరు, ఏప్రిల 17, ప్రభాతవార్త**

ఆలూరు మండలం అగ్రహారం కొండల్లో అనుమతులు లేకుండ చేస్తున్న అక్రమతవ్వకాలకు అడ్డుకట్టవేయాలని హత్తిబెలగల్ గ్రామసు_లు కమలాకర్‌నాయుడు, శేఖర్, లక్ష్మన్న, మల్లికార్జున, ఉచిరప్ప, ఈరన్న, తదితరులు బుధవారం తహశీల్దారు గోవింద్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. అక్రమ తవ్వకాల వల్ల పంటపొలాలు దెబ్బతినడమే కాకుండ పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## విద్యార్థులకు అవగాహన కలిగించిన పోలీసులు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

కోవెలకుంట్ల పట్టణంలోని సెయింట్ జోసఫ్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కోవెలకుంట్ల ఎస్ఐ, శక్తియాప్‌టీం ఆధ్వర్యంలో నిర్వహించారు ఇందులో విద్యార్థులకు శక్తియాప్ గురించి డయల్ 112, సైబర్ టోల్ ఫ్రీనెంబరు 1930, చైల్డ్‌మ్యారేజి గురించి అవగాహన కల్పించారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆలూరు అగ్నిమాపక అధికారి ఖాద్రి సూచించారు. బుధవారం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని కోయనగర్‌లో గ్యాస్ ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## నరసాపురంలో జీవనోపాదుల సేవా కేంద్రం ఏర్పాటు

**వెల్దుర్తి, ఏప్రిల్16, ప్రభాతవార్త**

ఎన్ఆర్‌యల్ఎం-ఎస్ఇఆర్‌పి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని నరసాపురం గ్రామాన్ని ఐఎఫ్‌సి క్లస్టర్‌గా ఎంపిక చేయడం జరిగిందని వెలుగు ఏపిఎం అనురాధ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐఎఫ్‌సి క్లస ్టర్‌లో జీవనోపాదుల సేవా కేంద్రం కొరకు గ్రామపంచాయతీ భవనం కేటాయించాలని ఎంపిడిఓ సుహాసినమ్మకు విన్నవించుకున్నామన్నారు. ఎంపిడిఓ స్పందించి ఆ భవనంను పరిశీలించి తమకు ఆ భవనంలో జీవనోపాదుల కేంద్రం ఏర్పాటుచేసుకోవాలన్నారన్నారు.

## కూటమి ప్రభుత్వం ఉపాధి కూలీలు వెంటనే చెల్లించాలి

**నందవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఉపాధి కూలీలను వెంటనే చెల్లించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక అదేశాల మేరకు వైసీపీ రాష్ట్ర బిసిసెల్ సంయుక్త కార్యదర్శి జి విరుపాక్షిరెడ్డి అన్నారు. ఉపాధి కూలీలకు జరిగిన అన్యాయం గురించి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మూడు మండలాలు నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్లలోజాతీయ గ్రామీణ ఉపాధి హామిపథకం కింద పనిచేసిన వేలాది మంది కూలీలు గత మూడు నెలలుగా వేతనాలు లేక తీవ్రంగా బాధపడుతున్నారు. ఎండలను లెక్కచేయకుండా రోజు కూలీలు పనులకు హాజరవుతున్నారు. మధ్య తరగతి, పేద కుటుంబాలకు చెందిన వారు కేవలం ఈ ఉపాధి పనులపై అధారపడుతూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని వేతనాలు లేకపోవడంతో పేదలు కుటుంబాలను పోషించలేని స్థితిలో జీవనం సాగిస్తున్నారు. ఈప్రభుత్వం గర్వంతో ఉత్తిత్తి ప్రచారాలు చేసుకుంటూ పేదల కష్టాన్ని పూర్తిగా విస్మరించిదని ఇది కేవలం నియోజకవర్గస్థాయి సమస్య కాదు రాష్ట్రవ్యాప్తంగా వందలాది గ్రామాల్లో ఉపాధి కూలీల సమస్య అని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, తారకరాముడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ విస్తరణాధికారి పోస్టును డిప్యూటి ఎంపీడిఓగా మార్పుచేసిన ప్రభుత్వం

**కల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పంచాయితీ రాజ్ శాఖ ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ పర య్యవేక్షణలో పంచాయితీ రాజ్ కమిషనర్ మైలవరం కృష్ణతేజ ఆద్వర్యంలో రాష్ట్రంలో పంచాయితీరాజ్ శాఖలో సంస్కరణలో భాగంగా పంచాయితీల విస్తరణాధికారి (పిఆర్ అండ్ ఆర్డీ) పోస్టును డిప్యూటి ఎంపీడిఓగా మార్పుచేస్తు ఎంపిడిఓ పదోన్నతులలో ఈఓ (పిఆర్ అండ్ ఆర్డీ)లకు 60 శాతం చేస్తు జీవో నం.35ను ప్రభత్వం విడుదల చేసింది. అంతేకాక జివో నం.35లో ఎంపీడిఓ పదోన్నతులలో ఏవోలకు 34 శాతం మాత్రమే అవకాశం కల్పించడంపై ఏవోలకు అన్యాయం జరిగిందని తమకు 50 శాతం హోదా కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రభుత ్వం తీసుకున్ననిర్ణయం సబబుగా ఉందని గ్రామ పంచాయితీలలో బిల్ కలెక్టర్ జూనియర్ అసిస్టెంట్‌లు, పంచాయితీకార్యదర్శులు గ్రేడ్ నుండి గ్రేడ్-4 వరకు మరియు పంచాయితీ విస్తరణాధికారులు వారి బలం సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్‌లలో జూనియర్ అసిస్టెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, టైపిస్టులు, ఏవో సంఖ్య బలం తక్కువగా ఉండడం వల్ల పదోన్నతుల కోట నిర్ణయించియున్నారని తెలుసుకొనుచు ఏవోలు చేస్తున చర్యలను తీవ్రంగా ఖండించడం జరుగుతుందని కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతుబజార్లో తనిఖీలు - తుకాల్లో మోసాలకు జరిమాన

**కల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** కర్నూలు టౌన్ సి క్యాంపు రైతు బజారులో అకస్మిక తనిఖీకి వెల్లిన డిఎస్ఓ, సిటిఓ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, లీగల్ మెట్రాలజి, ఎఎంసి, అధికారులు, వివరాల్లోకి వెల్లితే అకస్మిక తనిఖీల్లో భాగంగా రైతుబజారులో కిరాణం అంగళ్లు, పండ్ల వ్యాపారులపై అకకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రధానంగా తుకాల్లో తేడాలు గమనించి అలాగే 25 కేజిల రైస్ ప్యాకెట్‌తక్కువగా ఉన్నందున ఫైన్ వేసినట్లు మార్కెటింగ్ శాఖ ఏడి నారాయణమూర్తి తెలిపారు. ప్రధానంగా ఎండాకాలంలో మామిడి పండ్లు రావడం మొదలయింది. అయితే పండ్లను గమనించిన కెమికల్స్ ఎక్కువగా వున్నట్లు ఈ పండ్లు ఆరోగ్యానికి హానికరంగా ఉన్నాయి అన్నట్లు శాంపిల్స్ తీసుకొని వీటిని ల్యాబ్‌కు పంపి పరీక్షచేసిన తరువాత ఆరోగ్యానికి హానికరం చేసే పండ్లు విక్రయిస్తున్నట్లు రుజువు అయితే పండ్ల వ్యాపారులకు ఫైన్ వేయడం జరుగుతుందని అంతేకాక వారి వ్యాపారాల లైసెన్స్ తొలగిస్తామని తెలిపారు. ఒక కిరాణషాపులో రాగిపిండి బాగలేదని ఫైన్ వేశారని కిరాణం స్టోర్ యజమాని వాపోతున్నారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు, రూ.12 వేలు, రూ.15 వేలు చొప్పున అధిక మొత్తంలో చాల మందికి చలానాలు వేయడం జరిగిందని కొన్ని చోట్ల ప్లాస్టిక్‌కవర్లు దొరిగినందున వారికి కూడ చలానాలు విధించినట్లు తెలిపారు. అకస్మిక తనిఖీ వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు.

## పశువులకు నీటితొట్లను ఏర్పాటుచేస్తున్నాం

**చాగలమర్రి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** వేసవికాలంలో ప్రతి గ్రామపంచాయతీలో పశువులకు నీటితొట్లను ఏర్పాటుచేస్తున్నామని ఉపాధిహామీ ఎపిఓ కాశీంసాహెబ్ తెలిపారు. బుధవారం స్థానిక ఎపిఓ కార్యాలయంలో ఆయన మాటా ్లడుతూ ఉపాధిహామీ పథకం దా ్వరా ప్రతి గ్రామపంచాయతీలో పశువులకు నీరు తాగేందుకు రూ.33వేలతో నీటితొట్లను ఏర్పాటుచేశామన్నారు. మండలంలో 2,300 మంది ఉపాధిహామీ కూలీలు పనిచేస్తున్నారన్నారు. అన్నిచోట్ల పనులు మొదలుపెట్టామని, ఇంకా కూలీలను పెంచాల్సి ఉందన్నారు. ప్రతి పని వద్ద మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని ఎపిఓ తెలిపారు.

## తిరుపాడులో టీడీపీ సభ్యత్వం కార్డుల పంపిణీ

**గడివేముల, ఏప్రిల్16, ప్రభాతవార్త;** మండలంలోని తిరుపాడు గ్రామంలో టీడీపీ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా చేసిన సభ్యత్వం కార్డులను బుధవారం టీడీపీ నాయకులు బీవీఎన్ రాజు, (ఐటీడీపీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు) ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక కోటి మందికి పైగానే పార్టీ సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు ప్రమాదబీమా రూ.5 లక్షలు వర్తిస్తుందన్నారు. అలాగే 8 పెద్ద ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్సలు చేయించుకోవచ్చన్నారు. ప్రతి టీడీపీ కుటుంబ సభ్యులు తప్పకుండా పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికోసం పార్టీ ఎంతో బాధ్యతగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దేరంగుల వెంకటరమణ పాల్గొన్నారు.

## క్లస్టర్ యూనివర్శిటి పీజీ పరీక్షలను పరిశీలించిన వీసీ

**కర్నూలు విద్య, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటీ పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలను బుధవారం ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకట బసవరావు పరిశీలించారు. పరీక్షల సమయంలో బుద్ధిగా చదువుకొని పరీక్షలు రాయాలని మంచి ఉత్తీర్ణతతో పాస్ కావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టిస్‌కు పాల్పడకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. విద్యార్థులకు పరీక్షల సమయంలో మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా ఫిజికల్ ఛాలెంజ్ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని ఇన్విజిలేటర్లను అదేశించారు. వీసీ వెంట రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు, కంట్రోల్ అఫ్ ఎగ్జామినేషన్స్ ఢీన్ డాక్టర్ నాగరాజు శెట్టి, కం ట్రోల్ అఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ బాల సు బ్రమణ్యం ఉన్నారు.

## సిబెళగల్ ఎస్ఐగా పరమేష్ నాయక్ బాధ్యతల స్వీకరణ

**సిబెళగల్, ఏప్రిల్16, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల ఎస్ఐగా పరమేష్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తిమ్మారెడ్డిని కర్నూలు వన్ టౌన్ ఎస్ఐగా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ మేరకు బెళగల్ ఎస్ఐగా పరమేష్ నాయక్‌ను ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్ నాయక్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తామని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలంలో ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపైనను చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే వారి సమాచారాన్ని తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడునని ఆయన తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు చిన్న చిన్న విషయాలకు ఘర్షణలకు దిగకుండా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సమస ్యలు పరిష్కారంకాకపోతే వాటిని తమ దృష్టికి తీసుకువస్తే తగు పరిష్కర మార్గాలు చూపుతామని ఆయన తెలిపారు.

## శాంతినికేతన్‌లో ఐఐటి ఒలింపియాడ్ విజయోత్సవం

**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

నంద్యాల క్రాంతినగర్ శాంతినికేతన్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో బుధవారం రైజింగ్ ఐఐటీయన్స్ -ఐఐటి ఒలింపియాడ్ విజయోత్సవం 2024-2025 ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి చైర్మన్ సుధాకర్, ప్రిన్సిపల్ రమ ్య ముఖ్యఅతిథులుగా హాజరై ఒలింపియాడ్ టాపర్ విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. 6వతరగతి నుంచి 9వతరగతి వరకు మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న ఐఐటి ఒలింపియాడ్ ప్రోగ్రాం రాష్ట్రంలోనే అత్యుత్తమమైనదన్నారు. తక్కువ కాలంలో విద్యార్థులు వివిధ ఒలింపియాడ్ పరీక్షల్లో ఘన విజయాలు సాధించడం గర్వకారణమన్నారు. అలాగే విద్యార్థులను అభినందించడంతో పాటు శ్రమించి శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను ప్రశంసించారు. ఈ విజయోత్సవంలో పాల్గొన్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఐఐటి విభాగ అధ్యాపకులను ప్రత్యేకంగా సత్కరించి వారి సేవలకు గుర్తించి సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించామని సుధాకర్ తెలియజేశారు.

## సత్యమేవజయతే నిరసనను చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ

**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

బిజెపి ప్రభుత్వ ఏకపక్ష నిరంకుశ చర్యలలో భాగంగా నేషనల్ హెరాల్డ్ ఆస్తులను ఏకపక్షంగా జప్తు చేయడం, కాంగ్రెస్ అధినాయకురాలైన సోనియాగాంధీపసై, రాహుల్‌గాంధీపై, సీనియర్ కాంగ్రెస్‌నాయకులపై చార్జ్‌షీట్లు దాఖలు చేయడంపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ సూచన మేరక బుధవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్ ఆదేశాలమేరకు నంద్యాల కమిటీ దాసరిచింతలయ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మాజీ రాష్ట్రప్రధాన కార్యదర్శి చింతలమోహన్‌రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ కక్షసాధింపులో భాగంగా కాంగ్రెస్‌నాయకులను ఇబ్బందిపెడుతున్నాని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడటానికి దేశ ప్రజలను రక్షించడానికిఎవరు భయపెట్టిన భయపడకుండ ప్రజలను ఆదుకుంటామనా ్నరు. బిజెపి చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కవ్వింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. రాబోవు ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవడం తథ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతలమోహన్‌రావు, పిసిసి డెలికేట్ దాసరి చింతలయ్య, డిసిసి వైస్‌ప్రెసిడెంట్ ఎస్‌వైడి.ప్రసాద్, జిల్లా కార్యదర్శి చాబోలిసలాం, జిల్లా జాయింటు సెక్రటరీ అభిరామ్, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి.రఫీ**

**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ డిమాండు చేశారు. బుధవారం సాయిబాబానగర్‌లోని పిడిఎస్‌యు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఎస్ఎండి.రఫీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలైన నారాయణ, భాష్యం, శ్రీచైతన్య, మరికొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు 2025-26 విద్యాసంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించారన్నారు. బహిరంగంగా కరపత్రాలు, ఫ్లెక్సీలు వేసి ఎన్నికల ప్రచారం తరహాలో ముందస్తుఅడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌షాహీద్, జిల్లానాయకులు మధుకిరణ్, వినోద్, కిరణ్, నాయక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## భానుముక్కలలో సోలార్ పవర్ ప్రాజెక్టు కోసం స్థల పరిశీలన

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో సోలార్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు ఎలక్ట్రికల్ టెక్నికల్ డిఈ నాగేశ్వర్‌రావు, ఏడి రామసుబ్రమణ్యం స్థలాన్ని పరిశీలించారు. ఈసందర ్భంగా వారు మాటా ్లడుతూ సోలార్ ప్రాజెక్టు నిరా ్మణం కొరకు వృధాగా ఉన్న ప్రభుత్వ భూములను చూపించాలని ప్రభుత్వాన్ని గతంలో కోరినట్లు వారు తెలిపారు. కాగ భానుముక్కల గ్రామ పొలిమేరలో సర్వేనం.408లో 108 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలపడంతో వాటిని పరిశీలించామన్నారు. ఈభూములను వెలుగోడు రిజర్వాయర్ మట్టి కొరకు ప్రభుత్వం గతంలో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ భూములు ఇరిగేషన్ ఆద్వర్యంలో ఉన్నాయని కలెక్టర్ ద్వారా వారికి లెటర్ పంపుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో విఆర్వో పురంధరుడు, లైన్‌మెన్ నాగిరెడ్డి, విఆర్ఏలు నారాయణ, జన్ను సాహేబ్, మౌలాలి పాల్గొన్నారు.

## కరివేన గ్రామంలో ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్

**: త్వరలోనే సమస్యలకు పరిష్కారం**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు, ఏప్రిల్16, ప్రభాతవార్త:** కరివేన గ్రామంలో పల్లె పండుగ నిధులతో నిర్మించిన నూతన సీసీరోడ్ల ప్రారంభోత్సవం కార్యక్రమాలు ముగిసిన తర్వాత గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రజాదర్బార్ కార్యక్రమాని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి బుదవారం గ్రామ ప్రజల నుంచి వివిద సమస్యల ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో చిన్న పిల్లలకు అంగన్‌వాడి భవనాలు లేక అద్దె భవనాలు దొరకక ఇబ్బందులు పడుతున్న సమస్యను అంగన్‌వాడి టీచర్లు తీసుకోని రాగా ఆసమస్యకు త్వరలోనే పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారు. మరి కొందరు పెన్షన్లు, ఇంటి స్థలాలు, గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యలను పరిష్కరించి వేసవికాలంలో ప్రజలకు నీటికొరత లేకుండా చూడాలని ప్రజలు ఎంఎల్ఏ దృష్టికి తీసుకోని వచ్చారు. ప్రజా దర్బార్‌లో స్వీకరించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు.

## వేంపెంటలో మాన్యం భూముల వేలం వాయిదా

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో బుధవారం జరగాల్సిన మాన్యం భూముల వేలం వాయిదా పడింది. దేవాదాయశాఖ ఈఓ రమణ సిబ్బందితో పాటు వేంపెంట గ్రామానికి చేరుకున్నారు. కాగ 34 మంది రైతులు వేలం పాట పాడేందుకు డిపాజిట్ చేశారు. మాన్యం భూముల వేలంపాడే సమయంలో గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు నిర్మాణంలో ఉన్న రామాలయానికి వేలం పాటలో వచ్చిన డబ్బును కొంత చెల్లించాలని ఈఓను కోరారు. అందుకు ఈఓ రమణ వేలం పాటలో వచ్చిన డబ్బును దేవాలయానికి చెల్లించాలంటే ఎండోమెంట్ కమిషనర్ లేదా, జిల్లా కలెక్టర్ దా ్వరా అనుమతి ఇస్తే డబ్బులు చెల్లిస్తామని అన్నారు. అయితే కొంతమంది గ్రామంలో వేలం పాట పాడాలని మరికొంత మంది రామాలయానికి డబ్బులిస్తేనే వేలం పాడాలని వాగ్వివాదానికి దిగడంతో పోలీసులు సద్దుమణిగించారు. ఈఓ రమణ వేలం పాటను తాత్కాలికంగా వాయిదా వేశారు.

## సాగుభూములు ఇవ్వండి

**- గిరిజనగూడెం చెంచులను అభివృద్ధి చేయండి -సిపిఐ పార్టీ విజ్ఞప్తి**

**రుద్రవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** రుద్రవరంలోని కె.కొత్తూరు గిరిజనగూడెంలో 30 సంవత్సరాల నుంచి నివసిస్తున్న నిరుపేద చెంచులకు సాగుకు యోగ్యమైన బంజరు, ప్రభుత్వ భూములను పంచి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రుద్రవరం తహశీల్దారు కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దారు చంద్రశేఖరయ్యకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిలా ్ల నాయకులు టి.రామచంద్రుడు, హనుమంతులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వ్యవసాయకూలీ పనులు, రైతుల తోటల్లో పొలాల్లో కాపలా ఉంటూ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ, అడవినుంచి తేనె, బంక, కుంకుడు కాయలు గడ్డలు సేకరించుకుని వాటిని అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు వాటివల్ల వచ్చే కొద్దిపాటి డబ్బులతో పిల్లలను పోషించలేక విద్య,వైద్య సౌకర్యాలు కల్పించలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. తహశీల్దారు గిరిజన సమస్యలను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం, గిరిజన అభివృద్ధి ఐటిడిఏ సంస్థల ద్వారా సాగుకు అనువైన భూములు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. 20సంవత్సరాల క్రితం 24 కుటుంబాలకు 30 ఎకరాల సాగుభూమి ఇచ్చినప్పటికి ప్రభుత్వం ఆ భూముల్లో సరైన సాగునీటివసతి కల్పించకపోవడంతో సాగుకు నోచుకోవడం లేదన్నారు. నిత్యం వర్షం కోసం ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. గిరిలో జనులకు ఇచ్చిన ఆ కొద్దిపాటి భూమి అటవీసమీపంలో ఉండటంతో పంటవేస్తే అడవిపందుల బెడదతో విత్తనాలఖర్చు రాక పేదలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అధికారులు జోక్యం చేసుకుని గిరిజన గూడెంలోని భూమిలేని చెంచు ప్రజలందరికీ సాగుకు అనుకూలమైన భూములు ఇవ్వాలన్నారు. గతంలో ఇచ్చిన భూముల్లో బోర్లువేయించి నీటివసతి కల్పించాలన్నారు. అటవీ సమీప భూములకు కంచె ఏర్పాటుచేయించి అడవి జంతువుల బారి నుంచి పంట పొలాలను కాపాడాలని డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు అల్లూరయ్య, సుబ్బరాయుడు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖలో మాత శిశు సేవలు బలోపేతం చేయాలి

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్యశాఖలో మాత శిశు సేవలు బలోపేతం చేయడంలో భాగంగా "కిల్కారీ మెసేజ్ విధానం" ప్రారంభిస్తున్నట్లు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు అన్నారు. బుధవారం ఆయన యూపిహెచ్‌సి ఎన్‌టిఆర్ కాలనీ సచివాలంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాని ్న తనిఖీచేశారు. ఈసందర ్భంగా డాక్టర్ నాగప్రసాద్ బాబు మాట్లాడుతూ గర్భవతులు ఐదు సంవత ్సరాలలోపు పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలు క్రమం తప్పక ఇవ్వాలని తెలిపారు. కిల్కారీ విధానంలో గర్భిణి స్త్రీలకు 4వ మాసం నుండి కాన్పు తరువాత ఒక సంవత ్సరం వరుకు వారానికి ఒకసారి చొప్పున మొత్తం 72 వాయిస్ మెసెజ్ (1.30 నిమిషాలు) 01244451660 నంబర్ నుండి కాల్స్ వచ్చునని తెలిపారు. ఈవాయిస్ మెసెజ్ ద్వారా ముఖ్యంగా నాలుగు అంశాలు (మాతృ ఆరోగ్యసేవలు, శిశు ఆరోగ్యసేవలు, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ సేవలు) గురించి సలహాలు, సూచనలు ఫ్రీ రికార్డ్ (డా.అనిత) వాయిస్ మెసెజ్ రూపంలో వచ్చునని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిసిఎం ప్రసాద్, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గర్భిణి స్త్రీలు, పాలిచ్చు తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎండ పెరిగేలోపు ఉపాధి పనులు పూర్తి చేసుకోవాలి

**గోనెగండ్ల, ఏప్రిల్, 16, ప్రభాతవార్త**



ప్రస్తుతం ఎండకాలంలో ఎండలు మండిపోతున్నాయి. ఎండవేడిమి పెరిగేలోపు ఉపాధి పనులు పూర్తి చేసుకొని కూలీలు త్వరగా ఇండ్లలకు వెళ్లాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు. బుధవారం మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించారు. అలాగే పొలంలో నిర్మించుకుట్టున్న నీటి తోట్టిలను పరిశీలించారు. ఉపాధి పథకం కింత రైతులు సాగు చేసుకుంటున్న పండ్ల తోటలను కూడా పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రస్తుతం మండలంలో ఉపాధి పనులకు గాను మూడు వేల మంది కూలీలు హాజరవుతున్నాట్లు ఎంపీడీవో తెలిపారు. కూలీలకు కూలీ డబు ్బలు త్వరగా చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. గ్రామాలలో ఉపాధి పనులు కల్పిస్తున్నాము వలసలకు వెళ్ల వద్దు ఉపాధి పనులకు కూలీలు తప్పనిసరిగా పనులకు హాజరుకావాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు. వలసలు వెళ్లిత్తె అక్కడ జరిగే ఇబ్బందులను గురించి కూలీలకు వివరించారు. అక్కడ వచ్చే కూలీ డబ్బులే ఇక్కడ కూడా వస్తాయని వలసలు వల్ల మీపిల్లల చదువు దెబ్బ తింటుందని మీ పిల్లల భవిష్యత్ కోసమైనా అలోచించాలని కోరారు. అలాగే గ్రామాలలో ఉపాధి పనులు చేస్తే రోజుకు రూ.300 కూలీ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డీ అనంతశయన, ఏపీవో మహమ్మద్‌భాషా, టీఏ చిట్టెమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ శక్తియాప్‌పై అవగాహన

**చాగలమర్రి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్‌పై సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి బుధవారం అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ అధికారుల ఆదేశాలమేరకు ప్రతి ఒక్కరికి ఈ యాప్‌పై అవగాహన ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా స్పోక్ పర్సన్ సల్లానాగరాజుయాదవ్, సచివాలయసిబ్బంది, కృష్ణనాయక్, బాల ఉశేనయ్యలు 8వ వార్డులో ఇంటింటికి తిరిగిఇ ప్రజలకు అవగాహన కల్పించారు.

## దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని బిజెపి ప్రతీకార రాజకీయాలు

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** నేషనల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)అధికారులు కాంగ్రెస్‌పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ, రాహూల్‌గాంధీలను చార్జ్‌షీట్లో చేర్చడం ముమ్మాటికి బిజెపి ప్రతీకార చర్యేనని కాంగ్రెస్‌పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహూల్‌గాంధీ, సోనియాగాంధీలు ప్రధానమంత్రి పదవినే త్యాగం చేసిన త్యాగమూర్తులన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షనాయుడు రాహూల్‌గాంధీ భారతదేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రధాని నరేంద్రమోదీని నిలదీస్తున్న సందర్భంలో మోదీకి నిద్రపట్టడం లేదని అందుకే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రధాని మోదీ నల్లధనం దాచుకున్న అవినీతిపరులను జైలుకు పంపుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమైనాయని ప్రశ్నించారు. ఇలాంటి చర్యల వల్ల రాహూల్, సోనియాలను భయపెట్టలేరన్నారు. సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు తుంబలబీడు లక్ష్మన్న, చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, ఉపాధ్యక్షులు కరెంటుగోవిందు, ఎస్‌సి సెల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు రామాంజినేయులు, ఓబిసి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మీసాలగోవిందు, హాలహర్వి మండల ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, ఈరన్న, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కవులు కళాకారుల పుట్టినిల్లు రాయలసీమ - బీసీ రాజారెడ్డి

**- టిజివి కళాక్షేత్రంలో ఘనంగా తెలుగు నాటక రంగ దినోత్సవం**
**- ముఖ్య అతిథులుగా హాజరైన టీజీ వెంకటేశ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్16, ప్రభాతవార్త:** కవులు, కళాకారుల పుట్టినిల్లు రాయలసీమ అని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బీసీ రాజారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కుందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా కర్నూలులోని టిజివి కళాక్షేత్రం నందు అధ్యక్షులు పత్తి ఓబులయ్య ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా నవీన్ కుమార్ బృందం ఆధ్వర్యంలో సత్యహరిచంద్ర సీన్, కె.వి.రమణ బృందం వారితో శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సభా అధ్య క్షులుగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్, గౌరవ అతిథులుగా అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బీసీ రాజారెడ్డి, డాక్టర్ శంకర్ శర్మలు హాజరయ్యారు. ముందుగా అతిథులు జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువ కళాకారుడు చల్లా నవీన్ కుమార్ బృందం ప్రదర్శించిన సత్యహరిచంద్ర నాటకం అందరిని ఆకట్టుకుంది. అలాగే శ్రీకృష్ణ రాయబారం పడక సీన్ ఆహుతులను అలరించింది. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ జానపదం పుట్టింది ఆంధ్రప్రదేశ్‌లోనే అన్నారు. కవులకు, కళాకారులకు రాయలసీమ పుట్టినిల్లు అని, అలాంటి గడ్డ పై నేడు వారికి ఆదరణ కరువు అవుతుండడం బాధాకరమన్నారు. కర్నూలు జిల్లాలో కూడా ఎంతో మంది కళాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహంలేక కనుమరుగవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం బలపడిందన్నా, తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నా అందులో 60శాతం కీలకపాత్ర కవులు, కళాకారులదేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో కవులు, కళాకారులను ఆదరించి వారికి తగిన ప్రోత్సాహం అందించాలని బీసీ రాజారెడ్డి కోరారు. నాటక రంగస్థలం పై యువ కళాకారుడు చల్లా నవీన్ కుమార్ మొదటిసారి అరగ్రేటం చేసి ప్రదర్శించిన సత్యహరిచంద్ర నాటకంలో అద్భుతమైన నటనతో, హావాభావాలతో అందరిని ఆకట్టుకున్నారని కొనియాడారు. అనంతరం అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బీసీ రాజారెడ్డి కళాకారులకు శాలువకప్పి మెమొంటో అందజేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## కడుమూరులో పోషణ పక్వాడ ..

**మిడుతూరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** మండలంలోని కడుమూరు గ్రామంలో ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టరు తిరుపతిరావు మాట్లాడుతూ మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలు గర్భం ధరించినప్పటి నుండి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు బిడ్డను ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఇది ఇలా ఉండగా బాల్య వివాహాలు చాలా ప్రమాదకరమని వాటి వల్ల జరిగే నష్టాలను డాక్టరు వివరించారు. కాగా అంగనవాడి సెంటర్లలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయి. వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి ప్రభుత్వం సెంట్రల్ ద్వారా అందించే పథకాలను పూర్తి స్థాయిలో వివరించే పోషణ ట్రాకర్ బెనిఫిట్స్ పై ప్రత్యేక లాగిన్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ సింగ్ అంగనవాడి సూపర్వైజర్లు వరలక్ష్మి, రేణుకా దేవి, హెల్త్ సూపర్వైజర్ ఏసేపు, మహిళా వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఎన్టిఎస్ఓ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**ఆదోని ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్టిఎస్ఓ)లెవెల్ 2 పరీక్షలో శ్రీచైతన్య1 ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు.బుధవారం ప్రతిభను చాటిన విద్యార్థులను పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపల్ గౌసియా ఖానమ్ అభినందించారు. ప్రిన్సిపల్ గౌసియా ఖానమ్ మాట్లాడుతూ 387 మంది విద్యార్థులకు గాను 303 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచడం హర్షించదగ్గ విషయం అన్నారు.మొదటి బహుమతిగా ట్యాబ్ శ్రీ చైతన్య పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థిని జె.ధాత్రి కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ద్వితీయ బహుమతి 2, తృతీయ బహుమతికి 2, నాలుగో బహుమతికి 2, ఐదవ బహుమతికి 3, ప్రత్యేక బహుమతులు 8, కన్సలేషన్ బహుమతులు 200,ప్రశంస పత్రాలు 303 విద్యార్థులు గెలుచుకోవడం జరిగిందన్నారు. పాఠశాల ఏజీఎం సురేష్, ఆర్ఐ రంగారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ఏవో అశోక్, అకాడమిక్ డీన్ అశోక్,ఇన్చార్జి అన్నపూర్ణ, ఐఎన్టిఎస్ఓ ఇంచార్జి సద్దాం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ మంజూరు చెయ్యండి

**హోళగుంద ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** హోళగుంద గ్రామ ప్రజలకు మంచినీటి ఎద్దడి నివారణ కోసం అదనపు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ మంజూరు చేయాలని సీనియర్ టిడిపి నాయకుడు గాలి వీరభద్ర గౌడ్ బుధవారం ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ బి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్ లోవిజ్ఞాపన పత్రాన్ని అందించారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని గ్రామాభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించాలని కోరారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కొనియాడారు. గ్రామాభివృద్ధికి ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బి వీరభద్ర గౌడ, టిడిపి యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ జనాభా పెరిగినందున ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ఒకటే ఉన్నదని ప్రజలకు నీరు అందడం లేదని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సాయిభేష్ తదితరులు పాల్గొన్నారు

## వక్ఫ్ బిల్లును వ్యతిరేకంగా నిలిచిన వైఎస్ఆర్సిపి

**: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన వైసీపిపార్టీ.**

**హోళగుంద ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** వక్ఫ్ బిల్లును వ్యతిరేకంగా నిలిచిన వైఎస్ఆర్సిపి పార్టీ నిల్చుందని హోళగుంద వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ షఫీవుల అన్నారు ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ముస్లింల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు బిల్లులను వెనక్కి తీసుకోవాలని, ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తుఅన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14,15,16,24, 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న నల్ల చట్టాలు వలన ముస్లిం, క్రిష్టియన్, ఇతర మతస్తులను తీవ్ర ఇబ్బందికరంగా ఉందన్నారు వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై సుప్రీంకోర్టు స్టే వక్ఫ్ చట్టంపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేశారన్నారు

## రేషన్ కార్డులకు ఈకేవైసీ చేయించుకోవాలి

**గూడూరు,ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** గూడూరు మండలంలోని ఆయా గ్రామాల రేషన్ కార్డులందరూ తప్పని సరిగా ఈకేవైసీ చేయించుకోవాలని గూడూరు తాహశీల్దార్ రామాంజినేయులు తెలిపారు. గూడూరు రూరల్‌తో పాటు అర్బన్ కలిపి మొత్తం 4079 రేషన్ కార్డులకు ఈకేవైసీలు లేవని వీటికి తప్పని సరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 30 వ తేదిల్లోగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుదారులకు ఎలాంటి అసౌకర్యాలకు గురి చేయకుండా ఆయా గ్రామ సచివాలయ ఉద్యోగులను పనిచేయాలన్నారు. ఈకేవైసీ చేసుకోక పోతే వచ్చే నెల నుంచి రేషన్ పంపిణీ ఉండదన్నారు. అందుకే కార్డు దారులు తప్పని సరిగా ఈకేవైసి చేయించుకోవాలన్నారు.

## పెద్దశేష వాహనం పై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి

**బేతంచెర్ల, ఏప్రిల్16, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీ చెన్నకేశవస్వామి తిరుణాల మహోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దశేష వాహనం పై శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. తిరుణాల మహోత్సవాల్లో భాగంగా ఉదయం నుండే స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం పెద్దశేష వాహనం పై మంగళవాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య స్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఈవో, పట్టణ ప్రముఖులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**-ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులు పరిశీలించి పరిష్కారం కోసం ఆయాశాఖలకు పంపుతామని తెలిపారు. ముఖ్యంగా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో నీటిసమస్య తలెత్తకుండ చూస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిసి అధ్యక్షులు క్రిష్టప్ప, మండల కన్వీనర్ అశోక్, టిడిపి నాయకులు గిరిమల్లేష్‌గౌడ్, అట్టేకల్‌బాబు, నరసప్ప, సురేంద్ర, ఉచ్చిరప్పయాదవ్, గుండన్న, కొమ్మురామాంజినేయులు, మసాలాజగన్, రాముయాదవ్, ముద్దురంగ, బోయవీరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిఐజిని కలిసిన వైకుంఠం శివప్రసాద్, జ్యోతి

**ఆలూరు రూరల , ఏప్రిల్ 16, ప్రభాతవార్త**



కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్‌ను బుధవారం టిడిపి రా ష్ట్ర ఆర్గనైజింగ్ కార్య దర్శి వైకుంఠంశివప్రసాద్, మహిళానాయకురాలు జ్యోతిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలను అదుపులో ఉంచినందుకు ఆయనకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శరవేగంగా సాగుతున్న ఇంటినిర్మాణాలు

**చాగలమర్రి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మంజూరుచేసిన ప్రభుత్వ ఇంటినిర్మాణాలు చాగలమర్రి మండలంలో శరవేగంగా సాగుతున్నాయి. బుధవారం సంబంధిత అధికారులు ఎస్‌సి, ఎస్‌టి, ఇసి లబ్దిదారులకు ఇంటింటా ప్రభుత్వం అందించే అదనపు సాయం గురించి తెలియజేస్తూ చైతన్యం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.1,80,000 మంజూరు చేయగా గత ఐదు సంవత్సరాల్లో ఇంటిసామాగ్రి, కూలీల ధరలు విపరీతంగా పెరిగినందున లబ్దిదారులు ఇంటినిర్మాణాన్ని పూర్తి చేయలేక అప్పులు చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం స్పందించి షెడ్యూలు కులాల వారికి రూ.50వేలు, వెనుకబడిన తరగతుల వారికి రూ.50వేలు,ఎస్‌టిలకు రూ.75వేలు, ఆదివాసీ గిరిజనులకు రూ.లక్ష చొప్పున అదనపు ఆర్థికసాయం నాలుగువిడత్లో మంజూరుచేస్తున్నదన్నారు. నేరుగా లబ్దిదారుల వ్యక్తిగత ఖాతాలో జమ అవుతుందన్నారు. సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థికి ప్రోత్సహం

**నీరుపేదలకు అండగా ఎప్పుడు తోడుంటా -డాక్టర్ మల్లికార్జునా**

**ఎమ్మిగనూరు రూరల్.ఏప్రిల్16ప్రభాతవార్త:** ప్రతిభవంతులైన పేద విధ్యార్థులకు ఎప్పుడు తోడుంటానని మల్లికార్జున ఆర్థోపెండిక్ వైద్యశాల డాక్టర్ మల్లికార్జున అన్నారు. ఈసందర్భంగా ముందుగా నీరుపేద కుంటుబము నుండి కందనాతి గ్రామానికి చెందిన విలేకరిగా ఓ చానల్ నందు పనిచేస్తున్న సి నాగరాజు కూమారుడు ఇంటర్ ద్వాతీయ సంవత్సరంలో బైపిసి గ్రూప్‌లో 982 మార్కులు సాందిచినందుకు మల్లికార్జున హస్పటల్ నందు బుదువారం చాకలి ప్రవీణ్ కుమార్‌ను డాక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా సన్మానం చేసి చేయూతగా అందించి జ్ఞాపికను అందజేశారు. హస్పటల్ నందు దాదాపు 3 సంవత్సరముల నుండి పేద విద్యార్థులకు చేయూతగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నమని ఇంకా పేద విద్యార్థులకు ప్రభుత్వ, ప్రవేట్ విద్యార్తులు తమ వంతుగా సహాయ సహకారలు అందిచడానికి ముందుటామని డాక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపియూడబ్లూజే తాలూకా,పట్టణ అధ్యక్షలు బి శ్రీనివాసు నాయడు, జిబి పరమేశ్వర్,ప్రదాన కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న నాగరాజు కూమారుడు ఎంతో చేతన్యవంతుడుగా ఎదగడం ఎంతో సంతోషకరం డాక్టర్ మల్లికార్జన ఇలాంటి సేవలు చేయడం గోప్ప విషయం అని కోనియాడారు. ఈకార్యక్రమంలో యాపిల్ ల్యాబ్ బిరరప్ప, హస్సటల్ మేనేజర్ నరసింహులు, జాలవాడి భాషా తదితరులు పాల్గోన్నారు.

## కరపత్రాలు విడుదల చేసిన తహశిల్దార్

**మంత్రాలయం,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఈనెల 23వ తారీఖున కెవిపిఎస్ ఆశ్వర్యంలో ప్రదర్శిస్తున్న రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ జీవిత చరిత్ర నాటికకు సంబంధించిన కరపత్రాలను కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో తహశిల్దార్ సల్కాపురం రవి బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను తిలకించడానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావాలన్నారు.ఈ నాటిక ప్రదర్శనలో అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాలు,రాజ్యాంగాన్ని రచించిన తీరును ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సురేష్,మారెప్ప, అంజి,ఇజ్రాయేలు,ఎలీషాదేవా తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల ముసుగులో కాంగ్రెస్ పార్టీని అస్థిరపరిచేందుకు బిజెపి కుట్రలు

**నందికొట్కూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** దేశంలో బిజెపి ప్రభుత్వం చట్టాల ముసుగులో కాంగ్రెస్ పార్టీని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తున్నదని నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ప్రజాస్వామ్యానికి అవమానంగ రాజకీయం పేరుతో చట్టాలను ముసుగు చేసుకొని ప్రతిపక్ష నాయకులపై దాడులు కొనసాగుతున్నాయని వాటిని పూర్తిగా ఖండిస్తూ నిరసనలు తెలపాలని హైకమాండ్ ఆదేశించింది. రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహ్మా యాదవ్, ఆదేశాల మేరకు నందికొట్కూరు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ తేనే నాగరాజు సమావేశం నిర్వహించి బిజెపి తీసుకుంటున్న నిర్ణయాలను ఖండిస్తూ నిరసనలు తెలిపారు. అనంతరం ఆయన మాటా ్లడుతు నేషనల్ హెరాల్డ్ కేసులో శ్రీమతి సోనియాగాంధీ,పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీపై బిజెపి కుట్రలు చేయడం దారుణమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్నగౌడ్, జిల్లా ఉపాధక్ష్యుడు పబ్బతి శ్రీరామ్, మండల పార్టీ అధ్యక్షుడు మనోహార్, టౌన్ అధ్యక్షుడు ఇంతియాజ్‌బాష పాల్గొన్నారు.

## పెన్షన్ ఇచ్చి ఆదుకోండి సారూ



**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలుకా శిరువెళ్ల మేజర్ గ్రామపంచాయతీకి చెందిన చాకలినరసింహ ద్విచక్రవాహనపై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తూ ప్రమాదానికి గురయ్యారు. దీంతో నరసింహకు కాలు, చేయి విరిగి శరీరమంతా గాయాలయ్యాయి. ప్రమాదం రూపంలో వికలాంగత్వం రావడంతో ఏ పనిచేయలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం తర్వాత మండల, పంచాయతీ అధికారులకు తన పరిస్థితిని వివరించి పెన్షన్ ఇవ్వాలని బ్రతిమాలినా ఫలితం లేకుండ పోయింది. మానవతా ధృక్పథంతో పరిశీలించి వికలాంగ పెన్షన్‌ను అందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను చాకలినరసింహ కోరుతున్నారు.

## నీటితొట్ల నిర్మాణాలను పరిశీలించిన ఏపిడి

**తుగ్గలి,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామకొండ గ్రామ పంచాయితీలో నిర్మిస్తున్న నీటితొట్ల నిర్మాణపు పనులను ఏపిడి భస్కర్ పరిశీలించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీటి తొట్టెల నిర్మానానికి శ్రీకారం చుట్టిందన్నారు. మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాలలో నీటి తొట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీలైనంత త్వరగా నీటి తొట్ల నిర్మాణపు పనులను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వెంకటేష్, ఫీల్డ్‌అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్‌కు వ్యతిరేకంగా పట్టణ బంద్ విజయవంతం

**నందికొట్కూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు స్టీల్ ప్లాంట్‌కు నీరు తీసుకెళ్ళేందుకు పట్టణంలో తవ్వే పైపులైన్ పనులు నిలిపి వేయాలని జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ బంద్ పూర్తిస్థాయిలో విజయ వంతమైంది. బుధవారం పట్టణంలో పైపులైన్ కోసం తవ్వే గుంతల వలన తీవ్ర నష్టం జరుగుతుందని, పాత భవనాలు కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు, ప్రజా సంఘాలు జేఏసిగా ఏర్పడి గత మూడు రోజులుగా వివిధ రూపాలలో ఆంధోళనలు చేసి ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అయిన పనులు చేసేందుకు కాంట్రాక్టర్ సిద్ధం అవడంతో పట్టణ బంద్‌కు పిలుపు నిచ్చారు. పట్టణ ప్రజలు వ్యాపారస్తులు, ప్రజా సంఘాలు, బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏజేసి నాయకులు మాట్లాడుతు స్టీల్‌ప్లాంట్‌కు నీరు తీసుకెళ్ళడానికి ఎవరు అడ్డు చెప్పడంలేదని, పైపులైన్‌ను ఊరి బయటి నుండి తీసుకెళ్ళాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పట్టణంలో నుండి పైపులైన్ వెళితే భారీ స్థాయిలో నష్టంతో అనేక సమస్యలు ఏర్పడుతాయని కావున తప్పని సరిగా బయటి నుండే పైపులైన్ తీసుకెళ్ళాలని, లేని పక్షంలో ఆంధోళనలు ఉధృతం చేస్తామని జేఏసి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.రమేష్, చాంద్‌బాష, రఘురాంమూర్తి, ఎం.నాగేశవ్వరరావు, వై.నరసింహులు, మన్సూర్‌బాష, బంగారు వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనువాసులు, టి.గోపాలకృష్ణ, పక్కీరయ్య, బెస్తరాజు, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డులు నమోదుపై అప్రమత్తంగా ఉండాలి

**మంత్రాలయం,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఉన్న బిఎల్‌ఓలు నూతన ఓటరు కార్డులు నమోదుపై అప్రమత్తంగా ఉండాలని రిటర్నింగ్ ఆఫీసర్ అనూరాధ అన్నారు.బుధవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో నాలుగు మండలాల తహశిల్దార్‌లు,బిఎల్‌ఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భ:గా ఆర్‌ఓ మాట్లాడుతూ నూతన ఓటరు నమోదు,డబుల్ కార్డులు ఎంట్రీలు,మృతిచెందిన ఓటర్లను తొలగించుట తదితర అంశాలపై చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.బిఎల్‌ఓలు తమ విధులపట్ల నిర్లక్ష్యంగా ఉంకూడదన్నారు.బిఎల్‌ఓపై ఆర్‌ఓ ఆగ్రహం:కాచాపుర ం విఆర్‌ఓ లక్ష్మిదేవిపై ఆర్‌ఓ అనూరాధ ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఎల్‌ఓల సమావేశం ముగింపు సమయంలో సమావేశానికి రావడంతో ఆర్‌ఓ వివరాలు సేకరించారు.బిఎల్‌ఓల సమావేశానికి ఎందుకు ఆలస్యంగా వచ్చారంటూ ఆర్‌ఓ నిలదీయడంతో నాకు ఎవరూ సమాచారం ఇవ్వలేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.బిఎల్‌ఓల విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే వెంటనే వారికి మెమో ఇవ్వాలని తహశిల్దార్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కౌతాళం,కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం తహశిల్దార్‌లు రజనీకాంత్‌రెడ్డి,రుద్రగౌడు,గీతప్రియదర్శిని,సల్కాపురం రవి,డిటి గురురాజారావు,సీనియర్ అసిస్టెంట్,జయరాంరెడ్డి,ఆర్ఐ ఆదాము,విఆర్‌ఓలు భీమన్నగౌడు, భీమయ్య, ఆనందు,నాగేష్,ప్రభాకర్,నరసప్ప,పుష్పలత,శ్వేత,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏపిడి లక్ష్మన్నకు వినతి పత్రం

**తుగ్గలి,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** మండలంలో ఉపాది హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు కనీస మౌళిక వసతులు కల్పించి పని ముట్లను ఇవ్వాలని కోరుతు మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రంగరాజు, శ్రీనువాసులు ఏపిడి లక్ష్మన్నకు వినతి పత్రం అందజేశారు.బుధవారం గ్రామ సచివాలయానికి వచ్చి ఏపిడిని కలిసి సమస్యలు వివరించారు. గడ్డపార, చెలికలు, ప్లాస్టిక్ గంపలు మంజూరు చేయాలని అలాగే గత మూడు నెలలుగ పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలు వెంటనే ఖాతాలలో వేయాలని వారు కోరారు.

## 21న జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై ఈ నెల 21న నంద్యాల కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ధర్నాలో భాగంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహులు మాట్లాడుతు టిడిపి, జనసేన, బిజేపి కూటమి జగన్ కంటే మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారం పొందారు. సూపర్ సిక్స్ రెండు పాయింట్ జీరో వంటి ప్రధాన హామీలతో పాటు స్త్రీలకు ఉచిత బస్సు, నిరుద్యోగ కార్మిక కర్షక, ఉద్యోగ విద్యార్థి మైనార్టీలు పలురకాల వారిగా మొత్తం 59 విభాగాలు కలిపి 176 హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి కూటమి గద్దెనెక్కి 10 నెలలు అయిన రెండు తప్ప అన్ని అలగే ఉన్నాయని ఆయన తెలిపారు. కావున పథకాలు అమలుకై చేపట్టిన ధర్నా జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అరుణ్‌కుమార్, రైతు కూలీ సంఘం కార్యదర్శి ఎం.గోపాల్, జిల్లా అధ్యక్షులు మజీద్‌మియ్యా, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో వైభవంగా పెద్దమ్మ దేవర ఉత్సవాలు

**క్రిష్ణగిరి,ఏప్రిల్16,ప్రభాతవార్త**

మండల పరిదిలోని రామకృష్ణాపురం గ్రామంలో పెద్దమ్మ దేవర ఉత్సవాలు అత్యంత వై భవంగా జరిగాయి.మంగళవారం అర్ధరాత్రి నుంచి ఉత్సవాలు ప్రారంభం అయినాయి.పె ద్దమ్మ దేవతకు మరియు గ్రామదేవతలైన సుంకులమ్మ,మారెమ్మ,గంగమ్మ దేవతలకు బలి హారణం అనంతరం బూతుబిల్లి చేత బలి అన్నంను గ్రామ పొలిమేరలా గుండా చల్లి భూ త బలి చేశారు.ఈ పూజకార్యక్రమాల అనంతరం అమ్మవారికి బోనాలతో నైవేద్యంను సమర్పించి సారె,చీర పసుపు,కుంకుమ గాజులు సమర్పించి తమను,తమ కుటుంబాన్ని గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు.ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరుగుకుండా క్రిష్ణగిరి యస్.ఐ మల్లికార్జున తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవాల్లో పాల్గొన్నా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా త్రాగునీటి వసతి తదితర వసతులను సర్పంచు వరలక్ష్మి,దామోదర్‌నాయుడు,ఉత్సవ కమీటీ సభ్యులు కల్పించారు.వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమంను నిర్వహించారు.

## మైపర్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్



**కర్నూలు విద్య, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు బుధవారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ జరిగింది. ఈకార్యక్రమంలో ఓమెగా హెల్త్‌కేర్ మెడికల్ కోడింగ్ వారు విద్యార్థులను ఇంటర్వ్యూస్ కండక్టు చేసి ఎంపిక కార్యక్రమాన్ని చేశారు. 53 మంది విద్యార్థులు మొదటి స్క్రీనింగ్ టెస్ట్‌లో పాస్ అయి డైరెక్టు ఇంటర్వ్యూకు సెలెక్టు కావడం జరిగిందని కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ తెలియజేశారు. ఈసందర భ్ంగా విద్యార్థులను అభినందించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ షిలా సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే మహాలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

(వార్త ప్రభావం)

**- యాజమాన్యం పర్యవేక్షణ లోపంతోనే రైతులకు నష్టం**
**- తప్పకుండా రైతులకు న్యాయం చేస్తామని హామీ**



**మంత్రాలయం,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి తాండా గ్రామానికి చెందిన రైతులు పరమేష్ నాయక్, గణపతి నాయక్‌సాగుచేసిన మొక్కజొన్న పంటను ప్రాంతీయ వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డా.రామకృష్ణారావు, డా.వెంకటరమణలు బుధవారం పరిశీలించారు.ఈనెల 4వ తారీఖున నకిలీ విత్తనాలతో మోసపోయిన కౌలురైతులు అనే శీరి ్షకతో ప్రభాతవార్త రైతుల కష్టాలను వివరిస్తూ ప్రత్యేక కథనం ప్రచురించింది.ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు రైతుల పొలాలను,సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలన చేశారు.ఇద్దరు రైతులకు చెందిన సుమారు ఏడు ఎకరముల మొక్కజొన్న పంటలో అసలు మొక్కజొన్న కంకులు రాలేదని గుర్తించారు.యూపిఎల్ కంపెనీ యాజమాన్యం రైతులపట్ల తీవ్రంగా నిర్లక్ష్యం వహించినట్లు తెలుసుకున్నారు.మొక్కజొన్న విత్తనాలు,క్రిమి సంహారక మందులు,ఎరువులు,కూలీలు మొత్ ్తం మేమే ఉచితంగా ఇస్తామని అమాయక రైతులను మోసంచేసి తీరా ఎరువులు రైతులకు ఇవ్వలేదని,రైతులు సొంత ఖర్చులతో ఎరువులు కొనుగోలుచేసి పంటకు వాడినట్లు తెలిపారు.యూపిఎల్ కంపెనీ యాజమాన్యం ప్రతినిధి అన్వర్‌భాష అసలు పర్యవేక్షణ చేయలేదన్నారు.వారి సిబ్బంది చెప్పినట్లు వ్యవహరించి రైతులకు నష్టం చేశారన్నారు.రైతులకు రూ.లక్షల నష్టం జరిగినట్లు తెలుసుకున్నారు.శాస్త్రవేత్తలు 100 మొక్కజొన్న కంకులను పరిశీలించారు.అయితే ఇందులో ఒక్కకంకి కూడా పూర్తిగా రాలేదన్నారు.కంపెనీ ప్రతినిధులు రైతులకు సకాలంలో సరైన సలహాలు,సూచనలు ఇవ్వకపోవడంతోనే రైతులు తీవ్ర ంగా నష్టపోయారన్నారు.ఈ కౌలు రైతులకు కనీసం కౌలుడబ్బులు చెల్లించడానికి కూడా దిగుబడి రాలేదని గ్రహించారు.తుది నివేదిక తయారుచేసి కంపెనీపై చర్యలకు జిల్లా వ్యవసాయాధికారి సమరిస్తామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.తప్పకుండా రైతులకు న్యాయం చేస్తామని వీరు హామీ ఇచ్చారు.వీరివెంట కర్నూలు డిఏటిటి సెంటర్ కో-ఆర్డినేటర్ సుజాతమ్మ,మండల వ్యవసాయాధికారి జీరా గణేష్,ఎంపిఈఓ రాజేశ్వరి,విఏఏలు దినేష్.లలిత తదితరులు ఉన్నారు.

## పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి బదిలీ రద్దు

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ**



**పెద్దకడుబూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** ఇటీవల జిల్లా పోలీసు అధికారులు ఎస్ఐలను బదిలీ చేస్తూ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి గూడూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రద్దు చేశారు. అయితే ఎస్ఐ నిరంజన్‌రెడ్డిని పెద్దకడుబూరు ఎస్ఐగా కొనసాగిస్తూ తాజాగా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండుమూడురోజులుగా పెద్దకడుబూరు ఎస్ఐ బదిలీపై వెళ్తారా..లేక ఇక్కడే కొనసాగుతారా..అన్న సందేహానికి జిల్లా ఎస్పీ ఉత్తర్వులతో తెరపడింది. ఎస్ఐ నిరంజన్‌రెడ్డి బదిలీ రద్దు చేస్తూ పెద్దకడుబూరు ఎస్ఐగా కొనసాగడంపై టిడిపి నాయకులు దశరథ రాముడు,నీలకంత రెడ్డి తదితరులు ఎస్ఐకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్ర తలు నెలకొల్పేందుకు మరింత బాధ్యతగా పనిచేస్తానని ఎస్ఐ నిరంజన్‌రెడ్డి విలేకర్లకు తెలిపారు.

## పెద్దకడుబూరులో బండలాగుడు పోటీలు

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దకడుబూరులో గుడ్‌ఫ్రైడే(ఈస్టర్) పండుగ సందర్భంగా రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు,రెవరెండ్ సంజీవరావు గురువుల ఆశీస్సులతో ఎస్ఐ నిరంజన్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జాన్ మనోహర్,జోసెఫ్,ఏలియాలు బుధవారం విలేకర్లకు తెలిపారు. పోటీలో పాల్గొనే ఆసక్తి కలిగిన ఎద్దుల యజమానులు ఈ నెల 20వ తేదీలోపు రూ.100లు ఎంట్రీఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పోటీల్లో మొదటి బహుమతి సాధించిన వారికి రూ.30వేలు, రెండో బహుమతి కింద రూ.20వేలు, మూడో బహుమతి కింద రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీలు దొడ్డిమేకల రోడ్డు సమీపంలో ఈ నెల 21న ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే వారు నిబంధనలకు లోబడి తమ ఎద్దులను పోటీలో ఉంచాలన్నారు. మొదటి బహుమతి బొగ్గుల పరమేష్,గుమ్మల రాజేష్, రెండో బహుమతి రైతు సోదరులు,మూడో బహుమతి టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు కెబి ఏసేపు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## వక్ఫ్‌సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మైనార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**- ధర్నాను ఉద్దేశించి ప్రసంగించిన మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, ఇసాక్‌బాష**

**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణం గాంధీచౌక్‌నందు బుధవారం వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మైనార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. మైనార్టీ ప్రజాసంఘాల నాయకులతో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా బిజెపి, కూటమిప్రభుత్వాల తీరును నిరసిస్తూ పెద్దపెట్టున నినాదాలు, నిరసన గళాన్ని వినిపించారు. ధర్నాకు వైకాపా నంద్యాల మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంఎల్‌సి ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైకాపా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్‌అమీర్‌బాష, ముస్లిం జెఏసి, క్రిస్టియన్ జేఏసి, వివిధ ప్రజాసంఘాల నాయకులు హాజరై తమ నిరసన గళాన్ని వినిపించారు. ధర్నాను ఉద్దేశించి శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంఎల్‌సిఇ ఇసాక్‌బాష, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి ముస్లింమైనార్టీల హక్కులు కాలరాసేందుకు వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టి అన్యాయం చేసిందన్నారు. ముస్లింలను ఓటుబ్యాంకు రాజకీయం కోసం వాడుకున్నారని విమర్శించారు. వక్ఫ్‌బోర్డులో ముస్లిమేతరులకు అవకాశం ఇవ్వడాన్ని తప్పుపట్టారు. న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ వక్ఫ్‌సవరణబిల్లులకు వ్యతిరేకంగా మైనార్టీలకు అండగా నిలవాలని కోరారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు ఏమైనాయని ప్రశ్నించారు.మైనార్టీలకు నష్టం జరిగితే నోరు మెదపకపోవడం ఏమిటని అడిగారు. వైకాపా ముస్లింలకు అండగా ఉండి పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎసిపిఐ నాయకులు, సిపిఐ, సిపిఎం, ముస్లిం జెఏసి, ఎంఐఎం, ముస్లిం ప్రజాసంఘాలనాయకులు నంద్యాల ముస్లిం మైనార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, వైకాపా మైనార్టీనాయకులు, క్రిస్టియన్, జెఏసి నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి వాట్సాప్‌పై గవర్నెన్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన

– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా



**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త ప్రతినిధి**
మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి బుధవారం ప్రకనలో తెలిపారు. ఇందుకోసం అధికారిక వాటా ్సప్ నెంబరు 9552300009 ప్రభుత్వం కేటాం ఒంచిందన్నారు. పౌరసేవలు అంది వ్వడంతో పాటు ప్రజల వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 254కి పైగా సేవలు అందిస్తుందన్నారు. జూన్ నెలకు 500కు పైగా సేవలందిచాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తదుపరి దశలో వెయ్యికి పైగా సేవలందించాలన్నది ప్రభుత ్వ లక్ష్యమని కలెక్టరు తెలిపారు. రాష్ట్రముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగ వాట్సాప్ గవర్నెన్స్‌ను ఐటి, రియల్ టైం గవర్నెన్స్ శాఖ అందుబాటులోనికి తెచ్చిందని కలెక్టరు తెలిపారుం. తమ మొబైల్ ఫోన్లో మనమిత్ర పేరిట 9552300009 అనే నెంబరు సేవ్ చేసుకోవాలని కలెక్టరు సూచించారు. చదువురాని వారు కేవలం వాయిస్ మెసేజ్ ద్వారా కూడ పనిచేసేలా జాబ్‌చాట్ ఏర్పాటుచేసుకునే అవకాశముందన్నారు. ప్రతి ఒక్కరు గవర్నెన్స్ వినియోగించుకునేలా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని కలెక్టరు తెలిపారు. పరీక్షల హాల్‌టికెటు ్ల కూడ విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చున న్నారు. ప్రస్తుతం తెలుగు, ఆంగ్లభాషల్లో సేవలందిస్తున్నామన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో విస్తృతఅవగాహన తీసుకువచ్చేందుకు ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. పౌరులు ఇంటి నుంచి బయటకు రావాల్సిన అవసరం లేకుండ ఒకే వాట్సాప్ మెసేజ్‌తో పౌరసేవలను అందుబాటులోనికి తీసుకు రావడమే మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఓబిసి, ఈడబ్ల్యుఎస్, ఆదాయ, నోఎర్నింగ్, ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాటా ్సప్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. అలాగే విద్యుతు బిల్లులు, ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సాప్ దా ్వరా చెల్లించ వచ్చునన్నారు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధిఇంచి లా ్యండ్‌రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చునని కలెక్టరు తెలిపారు. ఏపిఎస్ ఆర్‌టిసి టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రీమైండర్, ట్రాకింగ్ సర్వీసు, రిఫండ్, ఫీడ్‌బాక్, తదితర సేవలు వాట్సాప్ ద్వారా పొందవచ్చునని కలెక్టరు పేర్కొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**సిబెళగల్, ఏప్రిల్16, ప్రభాతవార్త:**
మండలంలోని అధికారులు సమన్వయం తో పనిచేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు బొంతల మునెప్ప అధ్యక్షతన ఎంపిడివో రాణెమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజర య్యారు. ముందుగా ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకోగానే ఎంపిడివో రాణెమ్మ ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దస్తగిరి గత సర్వసభ్య



సమావేశం నుండి ఈ సమావేశం వరకు జరిగిన ఆయా శాఖల అభివృద్ధి పనులు గురించి ఆయాశాఖలను అడిగి తెలుసు కున్నారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వీకరించి వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం వృద్ధాప్య పింఛన్‌ను రూ.4వేలకు పెంచి ప్రతినెల 1వ తేదిన లబ్దిదారుల ఇళ్ల వద్దనే పంపిణీ చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమంతో పాలనలో రా ష్ట్రం ముందు కువెలుతుందని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్‌సిక్స్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదు



**ఆదోని రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**
అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదు ఎస్ ఐ డాక్టర్ నాయక్ అన్నారు. ఇస్వి ఎస్ ఐ నాగేంద్ర బదిలీ కావడంతో ఇస్వి ఎస్ఐగా బుధవారం డాక్టర్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా గ్రామాల్లో గొడవలు చేసుకోకుండా అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని అన్నారు. యువకులు ఈజీ మనిగా అలవాటు పడి బెట్టింగు పేకాట ఆన్లైన్ గేమ్లు వంటివి ఆడి మోసపోకుండా మంచి చదువులు చదువుకొని మంచి మార్గంలో నడవాలని అన్నారు

## అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఆళ్లగడ్డ డీఎస్పీ తనిఖీ



**కొలిమిగుండ్ల, ఏప్రిల్16, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫా ్యక్టరీలో బుధవారం అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన న్యాగజైన్‌ను ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ మరియు కొలిమిగుండ్ల సీఐ ఎం.రమేష్‌బాబులు తనిఖీ చేయడం జరిగింది.

## కొత్తపల్లి ఎస్ఐగా జయశేఖర్



**కొత్తపల్లె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**
కొత్తపల్లి ఎస్ఐగా ఆర్ జయశేఖర్ బుధ వారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆధోని త్రీటౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తు బదిలీలో భాగంగా కొత్తపల్లికి బదిలీపై వచ్చారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఎం కేశవను నందవరం పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. కొత్తపల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని ఎస్ఐ జయశేఖర్ తెలిపారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన ఎంపీ బస్తిపాటి



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**
కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు బుధవారం విజయవాడలో పలువురు రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ మార్కె టింగ్ మత్స్యశాఖల మంత్రి అచ్చెం నాయుడు, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, గణులు భూగర్భవనరులు ఎక్సైజ్‌శాఖ మ ంత్రి కొల్లు రవీంద్రలను సచివాలయంలోని వారి వారి కార్యాలయాల్లో కలిశారు. ఈసందర ్భంగా జిల్లాలోని పలు అంశాలపై మంత్రులతో చర్ ్చించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**మంత్రాలయం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**
నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో జీవితంపై విరక్తితో ఓవ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ బుధవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ పెద్దయ్య(65) అనేవ్యక్తి తీవ్ర అప్పులపాలయ్యాడన్నారు. అదేవిధంగా పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు. చేసిన అప్పులు ఎలాతీర్చాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురై చనిపోవాలని నిర్ణయించుకొని మంగళవారం ఇంటిలో ఉన్న యాసిడ్‌ను తాగాడ న్నారు. చుట్టుప్రక్కలవారు గమనించి కుటుంబ సభ్యులకు సమా చారం అందించారన్నారు. పెద్దయ్యను మెరుగైన వైద్యం నిమి తత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు. అయితే కోలుకోలేక బుధవారం మృతి చెందినట్లు స్పష్టం చేశారు. మృతిచెందిన పెద్దయ్య భార్య వీరనాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## హాఫీజ్ ఖాన్‌కు రాష్ట్రస్థాయి అత్యున్నత పదవి దక్కడం అభినందనీయం



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**
అలుపెరగని పోరాట యోధుడిగా విశేషంగా కృషిచేస్తున్న అబ్దుల్ హాఫీజ్ ఖాన్ రాష్ట్రస్థాయి అత్యు న్నత పదవి వైఎస్సా ్ర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ సలహా సంఘంలో సభ్యుడిగా నియమితులవడం కర్నూలు జిల్లా కార్యకర్తలందరికి గర్వకారణమని డా.జే చంద్రకళాబాయి అన్నారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత ్వంలో వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి రాజకీయ సలహా కమిటీలో మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ సభ్యులుగా నియమితులైన సందర్భంగా కర్నూలు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరుపున డా.జే చంద్రకళా బాయి ఆధ్వర్యంలో హాఫీజ్ ఖాన్ స్వగృహం నందు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలే నాప్రాణం..! :ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 16 ,ప్రభాతవార్త**
సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అన్న సిద్ధాంతంతో తెలుగు వారి అత్మగౌరం కోసం, బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం అన్న నందమూరి తారక రామారావు గారు టిడిపి పార్టీని స్థాపించిన నాటి నుండి నేటి వరకు అన్ని వేళలా అండగా నిలుస్తుంది కార్యకర్తలేనని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో బుధవారం టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅదిజతిదిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేతని ప్రకటించిన ఐటి మంత్రి నారాలోకేష్ అన్న మాటలను అచరణలో పెట్టాలన్నారు. పార్టీలో నాయకులకు కార్యకర్తలకు మధ్య వారిధిలా తాను పనిచేస్తానన్నారు టిడిపి జాతీయపార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌లు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. పార్టీకార్యకర్తల సమస్యలను పరిష్కరించే ఒదుకు తాను నిరంతరం అందుబాటులో వుంటానన్నారు. 2024లో కార్యకర్తలు ఏ స్ఫూర్తితో పనిచేశారో అదే స్ఫూర్తితో 2029 ఎన్నికల వరకు కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. గ్రామాల్లో నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామాల అబివ ృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కడియం వెంటేశ్వర్ల యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినపుడు నుంచి సిఎం చంద్రబాబునాయుడు గ్రామాలను అబివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారన్నారు. మండలానికి 51 యూనిట్లు బిసి కార్పోరేషన్ రుణాలు, 4 కాపు రుణాల మంజూరుకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూరైందన్నారు. గ్రామాల్లో సిసిరోడ్ల నిర్మాణానికి రూ.2.5 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత నంద్యాల నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాంఢ్రశివానంద రెడ్డి, ఎమ్మెల్యే జయసూర్లకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ జెండా మోసిన నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని, నారాలోకేష్ యువగళం పాదయాత్ర అడ్డుకునేందుకు ప్రయత్నం చేసిన నాయకులకే టిడిపిలో ప్రాద్యాన్యత ఇస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా తెలుగు రైతు అధ్యక్షుడు పిక్కిలి శ్రీనివాసులు మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు సమన్వయం లోపం ఉన్నా వాటిని సరిదిద్దుకుంటూ గ్రామాభివ ృదికి క ృషిచేయాలన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకుండే మనతత్వం ఎమ్మెల్యేది కాదని, అవసరమైతే కార్యకర్తల కోసం తన పదవిని వదులుకునే మంచి మనస్సు న్న నాయకులు అన్నారు. ఈ కార్యమంలో సర్పంచ్ మోటు బాలయ్య, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మెన్ పరమేశ్వరరెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ మందడి నారాయణ రెడ్డి, శివరామిరెడ్డి, రవియాదవ్, రవికాంత్, జంగాల పెద్దన్న, సుదాకర్, బాబు, క ృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు పోరాడుదాం

– ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి



**దేవనకొండ, ఏప్రిల్16, ప్రభాతవార్త;** వాల్మీకుల చిరకాల కోరిక అయిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు పోరాడాలని ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి అన్నారు. బుధవారం మండలంలోని గుండ్లకొండ గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. దేవనకొండలో గత రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడిన గొర్రెల కాపరి బోయ లక్ష్మన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. సా ్థనిక సీఎల్ఆర్‌సీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనేక యేళ్లుగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించినప్పటికీ పాలక ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్టీ జాబితాలో చేరుస్తామని ప్రకటన ఇస్తారే తప్పా అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టడం లేదన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామన్న హామీ ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వాల్మీకుల అభివృద్ధి జరగాలంటే ఎస్టీ జాబితాలో చేర్చినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన వాల్మీకులు కలిసికట్టుతో ఏకమై వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు ఉద్యమించాలన్నారు. వాల్మీకుల ఎస్టీ జాబితాకై తాను దేనికైనా సిద్ధమన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కిట్టు, వైసీపీ మండల నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు, రుద్రారెడ్డి, గోవిందరాజులు, జగదీష్, రాజు పాల్గొన్నారు.

## టిడిపిలోకి భారిగా వైసీపీ నాయకులు చేరిక

: పార్టీకి పనిచేసిన ప్రతి కార్యకర్తను మరిచిపోను– ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు. ఏప్రిల్16ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలో పెద్దఎత్తున్న వైసీపి పార్టీకి చెంధిన ప్రముఖులు టిడిపి పార్టీ బుదువారం తీర్థం పూచ్చుకున్నారు. ముందుగా పట్టణంలోని ప్రధాన రహదారుల నందు పెద్ద ఎత్తున్న ర్యాలిగా వచ్చి స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో చేరారు. ముందుగా ఎమ్మెల్యేకు పార్టీలో చేరిన వారు భారి గజామాలతో సత్కరించి, సన్మానం చేశారు. వారిని సాధారంగా అహనించి పార్టీ సిద్దంతాలను తెలియజేసి వారికి పార్టీ కండువాలు వేశారు. ఈసందర్భంగా కార్యకర్తలను ఉదేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో నాకు కార్యకర్తలు. ప్రజలు తప్ప నాకు ఎవరు లేరు. నా వారసత్వంగా ఎవరికి పదవులు ఇవ్వను నాకు తెలిసిందాలా పార్టీకి పనిచేసిన కార్యకర్త మాత్రం నాకు ముఖ్యం వారికి ఎలాంటి పదవులు ఇవ్వాలో నాకు తెలుసు గతంలో పార్టీ కోసం పనిచేసిన వారు ఎవరు ఉన్నారు. పార్టీకి నష్టం కలిగించే వారు ఎవరు అందరి చిట్టాను సమయం వచ్చినప్పుడు వారికి తెలియజేస్తాను. నన్ను నమ్మి వచ్చినా వారికి ఎప్పుడు ద్రోహం చేయను అని ఎమ్మెల్యే అన్నారు. టిడిపిలో చేరిన అల్‌ఫ్రెండ్ రాజు, తెలుగురాముడు, వైసీపి మున్సిపల్ కో అప్షన్ మెంబర్ హసీనా, లచ్చన్న, అనిల్, వాలిబాల్ రాజేష్, నంబూరి సురేష్ చౌదరి, మెనే శ్రీరాములు, మోహన్ కృష్ణ, బోయ వెంకటేష్, బోయ రవి, గట్టు ఖాజా, గట్టు వలితో పాటు వారి అనుచరులు దాదాపు 1000 మందికి పైగా పార్టీ కండువాలు వేసుకోన్నారు.

# శ్రీశైల మల్లన్నకు నేను సేవకుడను:ఈఓ శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్16, ప్రభాతవార్త**
అ దేవాది దేవుడైన శ్రీశైల మల్లన్నకు, భ్రమరాంబాదేవి అమ్మవార్లకు నేను సేవకుడనని శ్రీశైలదేవస్థానం కార ్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు స్పష్టం చేసారు. ప్రభాతవార్తతో మాట్లాడుతూ తమకు శ్రీశైల మల్లికార్జునస్వామి, భ్రమరాంబాదేవి చెంత సేవచేసుకోనే భాగ్యం దొరికిందని అన్నారు. తాము శ్రీశైలక్షేత్రంలో కార్యనిర్వహణాధికారిగా విధుల్లో చెరినప్పట్టి నుండి భగవంతుని సంకల్పబలంతో విధులను నిర్వర్తించడం జరుగుతుందని చెప్పారు. తాను గత ఏడాది డిసెంబర్ నెల 05వ తేదిన క్షేత్రపాలనాధికారిగా బాధ్యతలను స్వీకరించడం జరిగిందని అన్నారు. అ తదుపరి పాలనపరమైన అంశాలలో అవలింపు చేసుకుంటూ వడివడిగా భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించి సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన దర్శనబాగ్యం కల్పించేవిదంగా, అన్ని విబాగాల్లో పనిచేస్తున్న సహచర సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు సాగడం జరుగుతుందని వివరించారు. అనంతరం లోకకల్యాణార్థం కోసం నిర్వహించబడుతున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలను ఏడు రోజులపాటు వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందని వ్యాక్యనించారు. ఈ నేపథ్యాంలోనే వైధిక విధి నిర్వహణా లోపాలపై దృష్టి సారించి శ్రీస్వామిఅమ్మవార్లకు సంప్రదాయబద్ధంగా జరగాల్సిన కైంకర్యాలను, యధావిధిగా జరిగేటువంటి నిత్యకైంక ర్యాలను సజావుగా సాగేటట్లు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మహాశివరాత్రికి శ్రీశైలం తరలివచ్చే అశేష భక్తజనసందోహంకు కావాల్సిన ఏర్పాట్లపై దేవస్థాన సహచర సిబ్బందితో క్షేత్రస్థాయిలో పలుమార్లు సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19నుండి మార్చి 01వ తేదివరకు విజయవంతంగా నిర్వహించేందుకు ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏపి దేవదాయశాఖ మంత్రి అనంనా రాయణరెడ్డి, రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హోంశాఖ మంత్రి వి.అనిత, రోడ్లు భవనాలశాఖ, మౌలిక వసతులు, పెట్టుబడులశాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి, వీరితోపాటు శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, దేవదా యశాఖ ఇన్‌చార్జ్ కమీషనర్ కె.రామచంద్ర మొహన్, నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజాకుమారి ఘనియా, ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా, జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్, ఉత్సవాల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ అజాద్, తదితర అధికార యంత్రాంగం సహాయ సహకారలను తీసుకోని బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొ న్నారు. ఈనేపధ్యాంలోనే మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలకు ముందుగా మల్లన్న హుండి ఆదాయం 17 రోజులలో రూ.2.18 కోట్లు రాబడి వచ్చిందని చెప్పారు. అదే విధంగా మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలను తిలకించేందుకు ఏపి గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు స్వయాన శ్రీశైలంకు వచ్చి శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగిందని వివరించారు. శ్రీశైల మల్లన్న భక్తులకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఉచిత ప్రసాదం నాలుగు లక్షల లడ్డులను భక్తులకు అందించడం జరిగిందని అన్నారు. అదే విధంగా హుండి లెక్కింపులో 16రోజులకు గాను రూ.5.69కోట్ల రాబడి లంబించిందని తెలిపారు. తదుపరి మార్చి 27నుండి 31వ తేది వరకు ఐదురోజులపాటు ఉగాది మహోత్సవాలను జిల్లా అధికారుల సహాయ సహకారాలతో కన్నులపండువగా నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి ఏప్రిల్ 15వ తేదిన శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారి వార్షిక కుంభోత్సవంపై వైధిక సిబ్బంది, శాఖధిపతులు అన్నివిబాగాల పర్య వేక్షకులతో పాటు స్థానిక తహశీల్దార్, సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ తదితర సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు తీసుకోని ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కన్నారు. తాను విధుల్లో భాధ్యతలను స్వీకరించినప్పటి నుండి స్వామివారి విధేయునిగా, సేవకునిగా పనిచేసే భాగ్యం లబించిందని అందరి సమన్వయ సహకారంతోనే తాను ముందుకు పోవడం జరిగిందని అన్నారు.



## చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానానికి మద్దతు.

: ప్రెసిడింగ్ ఆఫీసర్‌గా సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్.





**ఆదోని ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో బుధవారం రోజు జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శాంత పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ఈ సమావేశానికి ప్రెసిడింగ్ ఆఫీసర్‌గా ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. ఆదోని మున్సిపల్ నందు మొత్తం 42 వార్డుల కౌన్సిలర్లలో 34 మంది వైసీపీ పార్టీ తరపున కౌన్సిలర్లు మరియు ఒకరు స్వతంత్ర అభ్యర్థి అయిన కౌన్సిలర్ మరియు ఎక్స్ అఫీషియో మెంబర్ ఎమ్మెల్సీ మధుసూదన్ సమావేశానికి హాజరయ్యారు. ఆరుగురు సభ్యులు మరియు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గైర్హాజరైనారు. హాజరైన సభ్యులంతా అవిశ్వాస తీర్మానానికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. సమావేశం సజావుగా, శాంతియుత వాతావరణంలో ముగిసిందని మున్సిపల్ కమిషనర్ కృష్ణ పేర్కొన్నారు .

## పిడుగుపాటుతో ఏరూరులో మహిళ మృతిచిప్పగిరి



**చిప్పగిరి ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** మండలం ఏరూరులో పిడుగు పడటంతో రజియా (50) అనే మహిళ బుధవారం మరణించింది. ఏరూరులోని గ్రామ సచివాలయం వెనుక భాగంలో పొలంలో మిరపకాయలు వేరు చేస్తుండగా ఒక్కసారిగా వర్షం పడింది. ఆమె ఇంటికి బయలు దేరుతుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవసాగింది. అదే సమయంలో పిడుగు పడడంతో మహిళా అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. హుస్సేన్ సాబ్ రజియా దంపతులకు ఆరుగురు సంతానం కాగా... ఐదుగురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నాడు. ముగ్గురు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయగా మిగిలిన వారు యుక్త వయసులో ఉన్నారు. కూలి నాలి చేసుకొని కుటుంబాన్ని నడుపుతున్న తల్లి మృతితో ఆమె పిల్లలు, బంధు వర్గం ఘురున విలపించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహనా కార్యక్రమాలు

– క్యూఆర్‌కోడ్‌లు ఏర్పాటు



**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్ రాణాసింగ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ కోడ్‌లపై ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు వారి సిబ్బందితో బుధవారంఅవగాహన కార్యక్రమాలు రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదకద్రవ్యాలు సమూలంగా నిర్మూలన చేయడానికి పోలీసుల ఆధ్వర్యంలో ఇప్పటికే ఈగల్‌టీంలను ఏర్పాటుచేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇందులో ప్రజలను భాగస్వామ్యం చేయడం కొరకు రాష్ట్రంలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి ఒక క్యూఆర్ కోడ్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మాదకద్రవ్యాలైన డ్రగ్స్, గంజాయి మొదలగు వాటిని అక్రమంగా పండిస్తున్న, విక్రయిస్తున్న, వినియోగిస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్న వాటి సమాచారం ప్రభుత్వం వారు ప్రజలనుంచి తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్‌లను ఉపయోగిసు ్తంది. క్యూ ఆర్ కోడ్‌లను స్టేషన్లలో ముఖ్యమైన కూడళ్ళలో అతికిస్తున్నారు. ప్రజలు ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాత ఆయా ప్రాంతాల్లో మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలుసుకునుటకు కొన్ని అబ్జెక్టలతో కూడిన కొన్ని ప్రశ్నలు రావడం జరుగుతుంది. ప్రజలు తమ అభిప్రాయాలను అందులో తెలియజేయాలని పోలీసు వారు అవగాహన కల్పిస్తున్నారు.

## అటవీప్రాంతంలో జింకలను వదులుతాం

– వన్యప్రాణుల దాహం తీర్చేందుకు సాసర్‌పీట్లలో నీరు నింపుతున్నాం

– డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి



**రుద్రవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**
రుద్రవరం చెలిమరేంజ్ పరిధిలో నల్లమల అటవీప్రాంతంలో బెంగాల్ టైగర్ల ఆహారం కొరకు జింకలను వదులుతామని సబ్‌డి ఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల కే ంద్రమైన రుద్రవరంలోని అటవీకార్యాల యంలో బుధవారం ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా అటవీప్రాంతంలో సంచరించే వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు రుద్రవరం, చెలిమరేంజ్ పరిధిలో ఏర్పాటుచేసిన 56 సాసర్ పీట్‌లలో సిబ్బంది నీరు నింపుతున్నారన్నారు. ప్రధానంగా అటవీ ప్రాంతంలో సంచరించే పులుల సంరక్షణలో భాగంగా పులులకు ఆహారం ఏర్పాటు చేసేందుకు తిరుపతి నుంచి జింకలను తీసుకువచ్చి అటవీ ప్రాంతంలో వదులుతామన్నారు. అటవీప్రాంతంలో తిరిగేవారు ఎవరైనా నిప్పుపెట్టరాదన్నారు. అటవీప్రాంతంలో ప్రమాదవశాత్తూ సంభవించే మంటలను అదుపుచేసేందుకు రుద్రవరం, చెలిమ రేంజ్ పరిధిలో 100 మంది ఫైర్ వాచర్లను నియమించామన్నారు. అటవీప్రాంతంలో సంచరించే వన్యప్రాణులపై వలలు, ఉచ్చులతో వేటాడినట్లు తమ దృష్టికి వస్తే అలాంటివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వేసవి దృష్ట్యా వన్యప్రాణులకు తాగునీటిని ఏర్పాటుచేయడంలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి శ్రీపతినాయుడు పాల్గొన్నారు.